నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
శనివారం | 25 నవంబర్ 2023 | www.navatelangana.com



కమీషన్ తీసుకున్నట్లు నిరూపిస్తే పోటీ నుంచి తప్పుకుంటా

- కాంగ్రెస్ నాయకులకు బహిరంగ సవాల్
- పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి



12లో...

నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సీపీఐ(ఎం)తోనే సాధ్యం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కనకయ్య



7లో...



ముదిగొండ సభలో మాట్లాడుతున్న మాణిక్ సర్కార్ 12లో...

సీపీఐ(ఎం) అభ్యర్థులను అసెంబ్లీకి పంపండి

త్రిపుర మాజీ ముఖ్యమంత్రి, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్

- ప్రశ్నించే గొంతుక యర్రా శ్రీకాంత్‌కి ఓటేయండి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్
- యర్రా శ్రీకాంత్ విజయాన్ని కాంక్షిస్తూ రోడ్ షో
- భారీ మోటర్ సైకిల్ ర్యాలీ, వందలాదిగా తరలివచ్చిన ప్రజలు

నవతెలంగాణ - ఖమ్మంకార్పొరేషన్

వచ్చే తెలంగాణ ఎన్నికలలో ప్రజా పోరాటాల సారథులుగా పోటీలో ఉన్న సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని త్రిపుర మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక ఖమ్మం త్రీ టౌన్‌లో పార్టీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్ విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం నిర్వహించిన రోడ్ షో కార్యక్రమానికి మాణిక్ సర్కార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజలు వందలాదిగా తరలివచ్చారు. దాదాపు ఐదు కిలోమీటర్ల మేర జరిగిన రోడ్ షోకి అపూర్వ స్పందన వచ్చింది. రోడ్ షో గాంధీచౌక్‌లో ప్రారంభమై గాంధీ నగర్, పంపిగ్ వెల్ రోడ్, సుందరయ్య నగర్, టింబర్ డిపో రోడ్, మార్కెట్ రోడ్ మీదుగా బోస్ బొమ్మ సెంటర్ వరకు నిర్వహించారు. అనంతరం బోస్ బొమ్మ సెంటర్‌లో పార్టీ త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీను అధ్యక్షతన జరిగిన సభలో మాణిక్ సర్కార్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ పాలనలో ప్రజలు విసిగిపోయారని, నిరుద్యోగం తీవ్రత, ధరల పెరుగుదల ఇంకా అనేక రకాలుగా ప్రజలను పీల్చుకుతిన్నారన్నారు. నిత్యం

మిగతా 3లో...

జలగం గెలిస్తే క్రమబద్ధీకరణ పట్టాలు రద్దు

- స్థలాలే కాదు ఇండ్లలోనూ బోర్డు పెడతాడు
- కొత్తగూడెం మున్సిపాలిటీలో 13వేల పట్టాలను పంపిణీ చేశా
- నన్ను గెలిపిస్తే పట్టాల పంపిణీ ఆగదు
- ఎన్నికల ప్రచారంలో వనమా



నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెం నియోజకవర్గంలో జలగం వెంకట్రావును గెలిపిస్తే క్రమబద్ధీకరణ పట్టాలు నిలిచిఓపోతాయని, ఖాళీ స్థలాలే కాదు ఇండ్లలోనూ బోర్డులు పెడతాడని జలగమును గెలిపిస్తే అభివృద్ధి ఆగిపోతుందని బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్త గూడెం మున్సిపాలిటీ పరిధిలోని కొత్తగూడెం, రామవరంలలో శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణలతో కలిసి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధితో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి లేకుండా అహర్నిశలు కృషి చేస్తున్నాను అన్నారు. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి తప్ప గతంలో గెలిచినవారు చేసింది ఏమీ లేదన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ ప్రజలు నివసించే ఇండ్లకు హక్కు ఉండేది కాదని, 13వేల పట్టాలను పంపిణీ చేసి వారికి హక్కును కల్పించామన్నారు. కిన్నెరసాని జలాలతో కొత్తగూడెం రామవరం ప్రజల దాహార్తిని తీర్చాను అన్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించిన తనకే ఓటు అడిగే హక్కు ఉందన్నారు. కొత్తగూడెం రామవరం ప్రాంతాలను అభివృద్ధి చేసింది నేనేనని నియోజకవర్గంలోని కొత్తగూడెం పాల్వంచ పట్టణాలను జంట నగరాలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. ప్రజలతో పాటు నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను తపన పడ్డాను అన్నారు. ఆ తపనతోనే నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానన్నారు. రానున్న రోజుల్లో కూడా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాన న్నారు. మోసపూరితపు మాయమాటలు డబ్బు సంచులతో వచ్చే మాటలు నమ్మొద్దని వారికి ఓటేస్తే నియోజకవర్గ అభివృద్ధి కుంటూ పడడంతో పాటు అభివృద్ధిలో వెనుకకు నెట్టివేయబడుతుందన్నారు. కారు గుర్తుపై ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఆరు గ్యారంటీలతో అధికారంలోకి కాంగ్రెస్

- పేద ప్రజల వెన్ను దన్ను... కాంగ్రెస్
- దేశంలో బీజేపి ఆగడాలకు చరమగీతం పాడాలి
- సాంబశివరావును గెలిపించాలి : డి.రాజా, కే.నారాయణ, భట్టి, పొంగులేటి

నవతెలంగాణ-కొత్తగూడెం

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో అధికారంలోకి రావడం ఖాయంమని పలువురు వక్తలు అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయాన్ని ఆకాంక్షిస్తూ శుక్రవారం కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన రోడ్ షో సభకు పెద్దఎత్తున ప్రజలు హాజరయ్యారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, ఆంధ్రప్రదేశ్ సీపిఐ రాష్ట్ర కార్యదర్శి

మిగతా 3లో...

ప్రజారాజ్యం కమ్యూనిస్టులతోనే సాధ్యం

- బృందా కారత్ బైక్ ర్యాలీని విజయవంతం చేయండి
- బీఆర్ఎస్ కాంగ్రెస్ లను ఓడించండి
- సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రాన్ని గెలిపించండి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, వ్యకాస జాతీయ కార్యదర్శి బీ.వెంకట్
- జోరు వానలో ఘన స్వాగతం పలికిన సింగరాయపాలెం ఎర్రసైన్యం



నవతెలంగాణ-కొణిజర్ల

ప్రజారాజ్యం కమ్యూనిస్టు పార్టీలతోనే సాధ్యమౌతుందని, బీఆర్ఎస్ కాంగ్రెస్‌లను ఓడించి సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంని గెలిపించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, వ్యకాస జాతీయ కార్యదర్శి బీ.వెంకట్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని సింగరాయపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిలిచేది ఉండేది సీపీఐ(ఎం) ఎర్రజెండా మాత్రమేనన్నారు. డబ్బు రాజకీయాలను ప్రజలు తిప్పికొట్టి ప్రజ సమస్యలపై పోరాడే వీరభద్రంని అసెంబ్లీకి పంపించాలని విజ్ఞప్తి చేశారు. రోజుకి ఒక పార్టీ మారే అభ్యర్థులకు ఓటుతో బుద్ధి చెప్పి నిజాయితీ గల సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రాన్ని ఆదరించాలని కోరారు. ఉపాధి హామీ, అటవి హక్కు, సమాచార హక్కు చట్టాలకు రూపకల్పన చేసింది కమ్యూనిస్టు పార్టీలేనని గుర్తుచేశారు. పోడుభూములు సాగుచేసుకుంటున్న పోడుసాగుదారుల భూములకు రక్షణ నిలబడి పోరాడిందని, సీపీఐ(ఎం) పోరాటాలు, ఆందోళనలు ఫలితంగానే పోడుభూములకు పట్టాలు వచ్చాయన్నారు. గిరిజనేతరులు సాగుచేసుకుంటున్నా పోడుభూములకు పట్టాలు ఇచ్చేవరకు పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కార్పొరేట్ శక్తులను పాలుపోసి పెంచుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను తరిమికొట్టాలన్నారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావాలన్నా, సాగర్ నీళ్ల పంటపొలాలకు చేరాలన్నా, మందుకట్టలు పురుగుమందుల ధరలు తగ్గాలన్నా సీపీఐ(ఎం)ని గెలిపిస్తే సాధ్యమౌతాయన్నారు. ముందుగా ఎన్నికల ప్రచారానికి సింగరాయపాలెం వస్తున్న సందర్భంగా సీపీఐ(ఎం) గ్రామశాఖ ఆధ్వర్యంలో జోరు వర్షంలో సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, బొంతు రాంబాబు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజులకు మహిళలు ఘన స్వాగతం పలికారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నాయకులు కార్యకర్తలు భారీగా తరలిరావడంతో గ్రామసెంటర్ అంతా ఎరుపుమయం అయింది. కార్యకర్తలలో ఉత్సాహాన్ని చూసి ఆనందంతో వర్షంలో అభ్యర్థి వీరభద్రం, వెంకట్, రాంబాబులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి క్రిష్ణ, మండల కమిటీ సభ్యులు దొడ్డపనేని క్రిష్ణార్జునరావు, శాఖ కార్యదర్శి మిద్దె రామారావు, రోషన్ బేగ్, షేక్ అఫ్జల్, తీగల వెంకటి, ఖాసీంబేగ్, రామయ్య, బజార్, కట్టా రాంబాబు, అజయ్, మహమ్మద్ అలీ, తాళ్లపల్లి విజయ, విజయబాయి, యారమాల మాధవరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కటయ్య ఏసు తదితరులు పాల్గొన్నారు.

బృందా కారత్ రోడ్ షోని విజయవంతం చేయండి

నవతెలంగాణ-కొణిజర్ల



సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో మాజీ ఎంపీ బృందాకారత్ సీపీఐ(ఎం) వైరా నియోజకవర్గ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ తనికెళ్ల నుంచి వైరా వరకు మోటార్ సైకిల్ ర్యాలీతోపాటు రోడ్ షో ఉంటుందని ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి క్రిష్ణ అన్నారు. బృందాకారత్ ప్రచార కార్యక్రమాన్ని మండలంలో ఉన్న సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు, వామపక్ష సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటారన్నారు. ముందుగా తనికెళ్ల చిన్న గోపతి అమ్మపాలెం తదితర గ్రామాల్లో జరిగిన జనరల్ బాడీ సమావేశాలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొప్పుల కృష్ణయ్య అన్నవరపు వెంకటేశ్వర్లు, బోయినపల్లి శ్రీనివాసరావు, లింగాల చిన్నదానయ్య, బుర్రి గోపయ్య, కొచ్చర్ల కుమారి, దారగాని రాములు, బొమ్మగాని భాస్కరు, వేముల సాంబశివరావు, యాస జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

వైరాటౌన్ : సీపీఐ(ఎం) వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ నేడు శనివారం నిర్వహిస్తున్న రోడ్ షోలో ముఖ్యఅతిథి పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎంపీ బృందా కారత్ పాల్గొంటారని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10:30 గంటలకు రోడ్ షో(బైక్ ర్యాలీ) కొణిజర్ల మండలం తనికెళ్ళ నుంచి రోడ్ షో (బైక్ ర్యాలీ) ప్రారంభమై 11: 30 గంటలకు కొణిజర్ల, మధ్యాహ్నం 12:30 గంటలకు వైరా రింగ్ రోడ్‌కు చేరుకుంటుందని తెలిపారు. అనంతరం వైరా రింగ్ రోడ్డు వద్ద సభ జరుగుతుందని, ఈ కార్యక్రమంలో బృందా కరత్‌తోపాటు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, అభిమానులు, లౌకిక, ప్రజాస్వామ్య వాదులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రోడ్ షో, సభను జయప్రదం చేయాలని కోరారు.

వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-వైరాటౌన్



సీపీఐ(ఎం) వైరా నియోజకవర్గ అభ్యర్థి భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం వైరా పట్టణంలో పార్టీ శ్రేణులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి శ్రమ జీవుల పక్షాన నిజాయితీగా పోరాడుతున్న సిపిఐ(ఎం) పార్టీని ప్రజలు ఆదరించాలని, చట్టసభల్లో కమ్యూనిస్టు ఉండాల్సిన అవసరాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎర్రజెండా ముద్దు బిడ్డ భూక్యా వీరభద్రం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల రజిత, భూక్యా విజయ, దేవబత్తిని లక్ష్మీతులసి, మల్లెంపాటి ప్రసాదరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, గుడిమెట్ల మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటు వేయడం ప్రతి పౌరుడి హక్కు

శిక్షణ కలెక్టర్ మాయాంక్ సింగ్

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

ఓటు వేయడం ప్రతి పౌరుడి హక్కు అని శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్ అన్నారు. మండల పరిధిలో సాయిప్రభాత్ నగర్‌లోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ మహిళా కళాశాలలో ఓటు హక్కు గురుంచి శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ కలెక్టర్ మాట్లాడారు. ఓటు వేయడం అనేది మన దేశ భవిష్యత్తును గణనీయంగా ప్రభావితం చేసే ముఖ్యమైన పౌర విధి అన్నారు. రాజకీయ నాయకులు వారి చర్యలకు జవాబుదారీగా ఉండటానికి ఓటింగ్ సహాయపడు తుందన్నారు. సీ-విజిల్ యాప్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ గోపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీబీపై విజయం రోజువారి మందులతో తథ్యం

తల్లాడ : టీబీపై విజయం రోజువారి మందులతో తథ్యమంటూ మండల పరిధిలోని ముద్దునూరు, కుర్నవల్లి గ్రామాలలో శుక్రవారం వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పీహెచ్సీ వైద్యులు డాక్టర్ రత్న మనోహర్ వ్యాధిగ్రస్తుల గృహాలను సందర్శించి వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 57 రకాల రక్త పరీక్షలు ప్రభుత్వం పూర్తి ఉచితంగా అందిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కే. పెద్ద పుల్లయ్య, సూపర్వైజర్ వై. సురేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు

- కౌలు రైతులకు అండగా కాంగ్రెస్
- తెలంగాణలో అధిక స్థానాలు మావే
- విలేకరుల సమావేశంలో రాజ్యసభ సభ్యులు జైరాం రమేశ్

నవతెలంగాణ-ఖమ్మం



కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఒక్క సంవత్సరంలోనే తెలంగాణలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యులు జయరాం రమేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రవారం ఖమ్మం వచ్చిన సందర్భంగా ఏఐసిసి నాయకులు జెడి సేలంతో కలిసి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నుంచి కేసీఆర్ ప్రభుత్వం గడిచిన తొమ్మిది ఏళ్లలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని ఆరోపించారు. చివరకు ఎన్నికల ముందు నోటిఫికేషన్లు వేసినప్పటికీ ఆ నోటిఫికేషన్‌లో అనేక లోపాలతో రద్దు కావడంతో ఉద్యోగాల కోసం అహర్నిశలు కష్టపడి చదివిన అనేక మంది విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురి అయ్యారని పేర్కొన్నారు. అందుకే నిరుద్యోగంలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని ఎద్దేవా చేశారు. ఎన్నికల పోస్టర్‌పై ముఖ్యమంత్రి బొమ్మ పక్కన తొమ్మిది ఏళ్లలో రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్టు రాసి ఉందన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ప్రధానమైనది ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో ఒక్క ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. కౌలు రైతులు, రైతు, కూలీల బతుకుల్లో వెలుగులు నింపేందుకు ఆర్థిక సహాయం చేస్తామన్నారు. బిజెపికి బిఆర్ఎస్ బిటీంగా పని చేస్తోందని, అదేవిధంగా ఎంఐఎం సీ టీమ్ గా పనిచేస్తుందని అన్నారు. బీఆర్ఎస్ గుర్తైనా పాత అంబాసిడర్ కారును పక్కకు తోసేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వస్తుందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని స్థానాల్లోనూ కాంగ్రెస్ దాని మిత్రపక్షమైన సిపిఐ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక్కరోజు కూడా సచివాలయానికి రాకుండా ఫామ్ హౌస్ నుంచే పాలన సాగించిన కేసీఆర్‌ను ప్రజలు ఓడిస్తారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఏఐసీసీ నాయకులు జెడి సేలం, మాజీ మంత్రి, కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు జావిద్ తదితరులు పాల్గొన్నారు.

కమీషనింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-ఖమ్మం



ఈనెల 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో శుక్రవారం సెంట్ జోసెఫ్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న ఖమ్మం నియోజకవర్గ, శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో చేపడుతున్న పాలేరు నియోజకవర్గ ఈవియం, వివిపాట్, సియుల కమీషనింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఖమ్మం నియోజక వర్గానికి చెందిన 355, పాలేరు నియోజకవర్గానికి సంబంధించి 289 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బ్యాలెట్ యూనిట్‌లు, కంట్రోల్ యూనిట్‌లు, వివిప్యాట్‌ల కమీషనింగ్ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. బ్యాలెట్ యూనిట్ల పొందికలో జాగ్రత్తలు వహించాలని, సంబంధిత సీలింగులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, పాలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్లు సిహెచ్. స్వామి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ(ఎం) బహిరంగ సభ

హాజరుకానున్న సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

సీపీఐ(ఎం) పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని ఎం.వెంకటాయపాలెం గ్రామంలో నేడు సాయంత్రం ఏడు గంటలకు బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బహిరంగ సభకు సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభలో సీపీఐ(ఎం) పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, బి.వెంకట్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్‌లు పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగ సభకు మండలంలోని సీపీఐ(ఎం) శ్రేణులు, వామపక్ష వాదులు, అభ్యుదయవాదులు, మహిళలు, యువతీ, యువకులు అధిక సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు.

సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మధిర

సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ మధిర పట్టణం 18వ వార్డు లోడక్ బజార్‌లో ఇంటింటి ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్మికుల, కర్షకుల, వ్యవసాయ కూలీల, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడుతున్న పాలడుగు భాస్కర్ ఎన్నికల గుర్తు అయిన సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ముందుగా ఈ ప్రచారాన్ని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మండల ఫణీంద్ర కుమారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దాల ప్రభాకర్, గ్రామశాఖ కార్యదర్శి షేక్ పాతిమా బేగం, అభిమానులు మై భున్, జై భున్, షమిన, ఖాసిం, రజియ బేగం, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీతారాం ఏచూరి సెమినార్

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం నగరంలోని మంచికంటి భవన్‌లో శనివారం ప్రజాస్వామ్య ఎన్నికలు, సీపీఐ(ఎం) వైఖరి అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెమినార్‌కు సీపీఐ(ఎం) అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రధాన వక్తగా పాల్గొంటారని, ఈ కార్యక్రమం సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

సీపీఐ(ఎం) అభ్యర్థులను అసెంబ్లీకి పంపండి

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల సమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ప్రజల పక్షాన పోరాడే యర్రా శ్రీకాంత్‌ని గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు కోరారు. ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని, వారు ఎప్పుడైన కార్మికుల,ప్రజా సమస్యలపై పోరాడారా అని ప్రశ్నించారు. సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ తాను అనేక పోరాటాలు ప్రజా సమస్యలపై చేశానని తెలిపారు. తనను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా కార్మికుల, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతానని తెలిపారు. సభలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, సీపీఎం కార్పొరేటర్లు యర్రా గోపి, యల్లంపల్లి వెంకట్రావ్, సీపీఎం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, యంఏ జబ్బార్, దొంగల తిరుపతిరావు, తుమ్మ విష్ణువర్ధన్, పిన్నింటి రమ్య, బండారు రమేష్, బండారు యకయ్యా, యస్.నవీన్ రెడ్డి, చింతల రమేష్, తుడుం ప్రవీణ్, వై.శ్రీనివాసరావు, త్రీ టౌన్ నాయకులు వాజినేపల్లి శ్రీనివాసరావు, యర్రా.రమేష్, పత్తిపాక నాగసులోచన, యస్.కే సైదులు, ఖాసిం, శీలం వీరబాబు, బి.చౌదరి, పాపారావు, ఎస్‌కే బాబు, పోతురాజు, జార్జి, ఎస్‌కె కాసిం, సిఐటియు నాయకులు ఎర్ర మల్లికార్జున్, పావురాల నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, ఖమ్మం.
ఐ.ఎ. నెం. 8/2023 ఇన్
ఒ.యస్. నెం. 41/2015

బిట్వీన్ :
గంగినేని శ్రీనివాసరావు ....వాది
మరియు
1) ఆత్మకూరి శ్రీనివాసరావు (డైడ్) మరియు ఇతరులు
.....ప్రతివాదులు

నోటీసు

ఆర్5) ఆత్మకూరి రాజేశ్వరి, భర్త : లేటు నరసింహరావు, వయస్సు : 67 సం.లు, కేరాఫ్ ఆత్మకూరి రమేష్, నివాసం : ఫ్లాట్ నెం. 57-ఎ, ఇ.నెం. 20-5-75, శ్రీరాంహిల్స్, ఖమ్మం
ఆర్6) ఆత్మకూరి రేణుక, భర్త : లేటు శ్రీనివాసరావు, వయస్సు : 39 సం.లు,
ఆర్7) ఆత్మకూరి వర్షిత్, తండ్రి : శ్రీనివాసరావు, వయస్సు : 20 సం.లు,
ఆర్8) ఆత్మకూరి హర్షిత్, తండ్రి : లేటు శ్రీనివాసరావు, వయస్సు: 19 సం.లు,
ఆర్ 6,7,8 నివాసం : కేరాఫ్ : సాంబశివరావు, నివాసం : ఇ.నెం. 5-2-248/14/14/1, ముస్తఫానగర్, ఖమ్మం.

పైన తెలిపిన వాది, ప్రతివాది నెం.5,6,7&8 అయిన మీపై పైన తెలిపిన కోర్టు వారి నందు దావా దాఖలు పరిచినారు. ఇట్టి దావా మీహాజరు కొరకు **ది. 04-12-2023న వాయిదా ఉన్నది.** మీరు స్వయంగా గాని లేక న్యాయవాది ద్వారా గాని **ది.04-12-2023న ఉ.గం.10.30 ని॥లకు** పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మాణించబడును.

//కోర్టు వారి అనుమతితో//
గోళ్ళముడి సత్యప్రసాద్
న్యాయవాది, ఖమ్మం.

IN THE COURT OF THE 1 ADDL. DISTRICT JUDGE AT KHAMMAM
E.P. NO. 104/18 IN
ARBITRATION CASE NO. 60/2016

Between :
M/s. Shriram City Union Finance Limited Khammam -2 branch, rep. by its GPA Holder K. Srinivasulu ......DHR
AND
Narla Malsoor And another
....Judgement Debtors

సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా! శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, ఖమ్మం-2 బ్రాంచి తనకు రావలసిన డబ్బులు రాబట్టుకొనుటకు ARB CASE NO. 60/2016 ద్వారా 1) నార్ల మల్సూర్ పై డిక్రీ పొంది యున్నారు. సదరు అవార్డు డిక్రీని అనుసరించి ఈ ఇద్దరు చెల్లించవలసిన రూపాయలు అసలు, వడ్డీ మరియు ఖర్చులు చెల్లించని కారణంగా ఇ.పి.నెం.104/18 ద్వారా మొత్తం డబ్బులు రాబట్టు కొనుటకు 1) నార్ల మల్సూర్ గారి స్వాధీనానుభవ యాజమాన్య హక్కుభుక్తములలోని దిగువ షెడ్యూలు స్థిరాస్తిని కోర్టు వారు అటాచ్‌మెంట్ చేసియున్నారు. మరియు దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని అమ్మవలసినదిగా పై కోర్టు వారిని కోరినందున సదరు కోర్టువారు ఆజ్ఞానుసారం **తేది. 12-12-2023 ఉ.గం. 10.30 ని॥లకు** పై కోర్టు వారి ముందు కోర్టు వారి షరతులకు లోబడి బహిరంగ వేలం వేయడం జరుగుతుంది. కావున ఆసక్తి గలవారు పైన తెలిపిన కోర్టు వారు నిర్వహించబడు వేలంలో పాల్గొని దిగువ షెడ్యూలు స్థిరాస్తిని కొనుగోలు చేయవచ్చు. ఈ రోజు వరకు అవార్డు డిక్రీ బాపతు అసలు, వడ్డీ మరియు ఖర్చులు మొత్తం కలిపి శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు రావలసిన బకాయి.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY to JDRNo.1

The open site loan extent of 255 sq. yards vide plot no. 99 in and out Sy No. 321 minjumle situated at Khanapuram Haveli Village and Gram Panchayat Khammam Urban Mandal, with the following boundaries :
Bounded as Under :
East : Plot No. 100 West:Plot No. 98
North : Plot No. 95 South : Road

G. HARINDER REDDY
Advocate, Khammam.

IN THE COURT OF THE 1 ADDL. DISTRICT JUDGE AT KHAMMAM
E.P. NO. 182/17 IN
ARBITRATION CASE NO. 111/2014

Between :
M/s. Shriram City Union Finance Limited Sathupalli branch, rep. by its GPA Holder K. Srinivasulu ......DHR
AND
Srinivasa Rangarao Morampudi
And others ....Judgement Debtors

సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా! శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, సత్తుపల్లి బ్రాంచి తనకు రావలసిన డబ్బులు రాబట్టుకొనుటకు ARB CASE NO. 111/2014 ద్వారా 2) ధనలక్ష్మి మోరంపుడి పై డిక్రీ పొంది యున్నారు. సదరు అవార్డు డిక్రీని అనుసరించి ఈ ఇద్దరు చెల్లించవలసిన రూపాయలు అసలు, వడ్డీ మరియు ఖర్చులు చెల్లించని కారణంగా ఇ.పి.నెం.182/17 ద్వారా మొత్తం డబ్బులు రాబట్టుకొనుటకు 2) ధనలక్ష్మి మోరంపుడి గారి స్వాధీనానుభవ యాజమాన్య హక్కుభుక్తములలోని దిగువ షెడ్యూలు స్థిరాస్తిని కోర్టు వారు అటాచ్‌మెంట్ చేసియున్నారు. మరియు దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని అమ్మవలసినదిగా పై కోర్టు వారిని కోరినందున సదరు కోర్టువారు ఆజ్ఞానుసారం **తేది. 12-12-2023 ఉ.గం. 10.30 ని॥లకు** పై కోర్టు వారి ముందు కోర్టు వారి షరతులకు లోబడి బహిరంగ వేలం వేయడం జరుగుతుంది. కావున ఆసక్తి గలవారు పైన తెలిపిన కోర్టు వారు నిర్వహించబడు వేలంలో పాల్గొని దిగువ షెడ్యూలు స్థిరాస్తిని కొనుగోలు చేయవచ్చు. ఈ రోజు వరకు అవార్డు డిక్రీ బాపతు అసలు, వడ్డీ మరియు ఖర్చులు మొత్తం కలిపి శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు రావలసిన బకాయి.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY to Attached

Open land 968 sq. yards in 1487/A/F/A situated at Lachannagudem (Vi) Vemsoor (M), Khammam District. & Sub District sathupally is with the following boundaries Bounded as Under :
EAST : M. Rama Narasimharao and Nageswara Rao
WEST: GP Road, **SOUTH :** R. Satyavani.
NORTH : House of M Rukminama

E. RAMACHANDRA RAO
NVV. PADMAVATHI
Advocates, Khammam.

ఆరు గ్యారెంటీలతో..(మొదటిపేజీ తరువాయి)

రామకృష్ణ, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ. నియోజకవర్గ ప్రజలు ఒక్క ఓటు వేస్తే మూడు పిట్టలు రాలిపోతాయని, ఒక్క దెబ్బకు మూడు పిట్టలని చెప్పారు. ఒకటి బీజేపీ, రెండవది బీఆర్ఎస్, మూడో పిట్ట ఇండిపెండెంట్ అభ్యర్థి అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వర రావు డ్రైవర్ లేకుండా బయటికి రాలేని పరిస్థితి ఉందని, తన కొడుకు విలాసవంతమైన జీవితాన్ని గడుపుతూ జైళ్లకు వెళ తున్నారని చెప్పారు. కేసీఆర్ కూతులు లిక్కలర్ స్కామ్‌లో ఇరుక్కుందని, కేసు నుండి రక్షించుకునేందుకు బీజేపితో మిలాకాత్ అయ్యారని చెప్పారు. ఎవరైనా ఆడవారు లిక్కర్ వ్యాపారం చేస్తారా...? అన్నారు. పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.... ఈనెల 30వ తారీకున జరుగుతున్న ఎన్నికల్లో కోననేని సాంబశివరావును గెలిపించాలని కోరారు. కేంద్రంలో బీజేపీ, దానికి తోడుగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ కలిసి ఆడుతున్న నాటకం అందరికీ తెలుసని అన్నారు.

IN THE COURT OF THE 1ST ADDL. DISTRICT COURT JUDGE AT KHAMMAM.
E.P. NO. 120/2019 IN
ARB NO. 23/2017

Between :
M/s. Shriram City Union Finance Limited Khammam-2. Its Branch rep by its Authorised Signatory ....D.HR
AND
Rajendra Prasad Kotha & Another
.......J.Dr's

JDR No.1) Rajendra Prasad Kotha, S/o. Seetharamaiah, R/o. H.No. 8-3-63, Nizampeta, Khammam City and District.

The above EP, Decree holder in ARB no. 23/2017 has applied for the sale of Schedule property you are hereby informed that on **28-11-2023** has been fixed for setting the terms of the Proclamation of sale.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY TO BE ATTACHED

Open plot bearing No. 35. Admeasuring to extent of 201.00 Sq. yards or 168.06 Sq. mts. out of Sy. No. 304/VU, 307/AA, 304/Vuu, 307/E, 304/Ru, 307/VU, 304/Ru1, 307/EE1 situated at yedulapuram Revunue Village, Khammam Rural Mandal District Registration district khammam, bounded as under
EAST : Plot No. 26, **WEST :** 33 feet Road, **NORTH :** Plot No. 36, **SOUTH :** Plot No. 34

G. HARENDAR REDDY,
Advocate,H.No. 5-1-90,
Opp. District Court,
kaviraj nagar, KHAMMAM.

మహారాజశ్రీ గౌరవనీయులైన సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్,మొబైల్ కోర్టు, భద్రాచలం వారి కోర్టులో
ఒ.యస్. నెం. 376/2023

బిట్వీన్ :
1) షేక్ ఖాసీంబీ, భర్త : లేటు ఖాదర్ పాషా
2) షేక్ కమాల్‌వలి, తండ్రి : లేటు ఖాదర్ పాషా
3) షేక్ ఖాదర్ వలి, తండ్రి :లేటు ఖాదర్ పాషా
4) సయ్యద్ నూర్జహన్ బేగం, తండ్రి : ఖాదర్ పాషా, నివాసం : అంజనాపురం గ్రామం, బూర్గంపాడ్ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
......వాదులు
మరియు
ఎవరికి సంబంధించితే వారు
...... ప్రతివాదులు

నోటీసు

పై నెంబరు దావాలో వాది నెం.1 గార్కి భర్త వాదులు నెం.2,3,4 వార్లకు తండ్రిగారైన షేక్ ఖాదర్ పాషా గారు ది.06-01-2023న మరణించినారు. సదరు షేక్ ఖాదర్‌పాషా గార్కి వారసులమని సీతారామసాగర్ ప్రాజెక్టు భూమి నష్టపరిహారం తమకు చెందవలెయునని అందుకు క్లాస్-1 లీగల్ హెయిర్ సర్టిఫికెట్ ఇప్పించమని గౌ॥ కోర్టు వారి యెదుట దావా వేసినారు. సదరు దావా **ది. 13-12-2023** విచారణకై ఉన్నది. కోర్టు వారి ఎదుట **ది.13-12-2023న ఉ.గం. 10.30 ని॥లకు** హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చగలరు. లేని యెడల సదరు వాదులకు క్లాస్-1, వారసత్వ ధృవీకరణ పత్రము మంజూరు చేయబడును.

//కోర్టు వారి అనుమతితో//
దన్నాన రాము
భద్రాచలం అడ్వకేట్, భద్రాచలం.
ది.24-11-2023 సెల్ : 9848580422

FORMAT C-1 THIRD TIME PUBLICATION
Declaration about Criminal Cases

(As per the judgment dated 25th september, 2018, of Hoble Supreme Court in WP (civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of Political Party : **INDIAN NATIONAL CONGRESS.**
Name of the Election : **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY**
Name of State MT : **TELANGANA STATE**
1) Name of the Constituency : **115-WYRA (ST)**
Name of the candidate : **RAMDAS MALOTH,** H.NO.8-38, EDURUGADDA (VILL) LAXMIDEVIPALLI(M), BHADRADRI KOTHAGUDEM (DIST)

I **RAMDAS MALOTH** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case (s)	Section (s) of Acts concerned and brief description of offence(s)
1	I Addl. Judicial First Class Magistrate at Kothagudem	C.C.No.536/ 2018	Examination Stage	U/Secs 143,341 r/w.149 of IPC obstructing the vehicles of the people, by gathering together on the public place
2	II Addl. Judicial First Class Magistrate at Kothagudem	C.C.No.1003/ 2019	Appearance Stage	U/Secs 341, 143, r/w.149 of IPC obstructing the vehicles of the people, by gathering together on the public place
3	III Addl. Judicial First Class Magistrate at Kothagudem	C.C.No.389/ 2014	Summons Stage	U/Sec 448,186 of IPC Obstructing public servant while discharging duties

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of Offences & punishment imposed	Maximum Punishment imposed
1	Not Applicable	Not Applicable	Not Applicable
2	Not Applicable	Not Applicable	Not Applicable
3	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/- RAMDAS MALOTH
(Candidate of Indian National Congress)

ప్రశ్నించే గొంతు భూక్యా వీరభద్రంని గెలిపించండి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు
- జన్నారంలో ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కొణిజర్ల

ఈనెల30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతు ప్రజా ఉద్యమాల రథసారథి సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జన్నారం గ్రామంలో సీపీఐ(ఎం) శ్రేణులు వైరా నియోజకవర్గ అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లడుతూ వైరా నియోజకవర్గంలో ప్రజాసమస్యలు పరిష్కారం కావాలంటే పార్టీలు ఫిరాయింపులకు పాల్పడే వారిని కాకుండా ప్రశ్నించే గొంతుక, అసెంబ్లీలో ఎర్రజెండా, కమ్యూనిస్టులు ఉండాలన్నారు. విద్యార్థి, నిరుద్యోగ, కార్మిక, మహిళా హక్కులు కోసం పోరాడే భూక్యావీరభద్రాని డబ్బుకు, ప్రలోభాలకు లోంగకుండా ఓట్లు వేయాలని అభ్యర్థించారు. అనంతరం సోసైటీ ఉపాధ్యక్షులు, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు రేగళ్ళ తిరుమలరావు, గ్రామ ఉపసర్పంచ్ అడపా రామారావు మాట్లడుతూ నిరంతరం పోడురైతులు, రైతుల సమస్యలపై పోరాడుతున్న గిరిజన, దళిత, వెనుక బడిన వర్గాల సమస్యలపై పోరాడుతున్న భుక్యా వీరభద్రంకు అత్యధిక మెజారిటీ ఓట్లతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు స్వర్ణ కృష్ణారావు, శాఖ కార్యదర్శి చింతల వెంకట్, అడపా శ్రీనివాసరావు, శాఖ సభ్యులు నేలపట్ల బాబు, మధార్, రామోజీ తదితరులు పాల్గొన్నారు.

తమ్మినేని విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం రూరల్



సీపీఐ(ఎం) పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని పలు గ్రామాల్లో సీపీఐ(ఎం) శ్రేణులు ఆయా గ్రామాల శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి నిజాయితీపరులకే పట్టం కట్టాలని, 50 ఏళ్లుగా జెండా మార్చని తమ్మినేనికే ఓటు వేయాలని, తమ్మినేని నిజాయితీని, ఎర్రజెండా చరిత్రను ప్రజలకు తెలుపుతూ ఈవీయంలో ఐదవ నెంబర్‌లో ఉన్న సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బూర్జువా పార్టీలు తమ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ఓటర్లకు నగదు పంచుతున్న సమయంలో తాను ఓటు వేయడమే కాకుండా తమ అభ్యర్థి ఖర్చులకోసం తల్లంపాడు గ్రామానికి చెందిన యామిని వీరమ్మ రెండు వేల రూపాయల నగదును తమ్మినేని ఖర్చులకోసం అందజేశారు. ఈ సందర్భంగా వీరమ్మను తల్లంపాడు గ్రామశాఖ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు డాక్టర్ బత్తినేని వెంకటేశ్వరరావు, సిద్ధినేని కోటయ్య, తమ్మినేని తనయుడు సంఘమిత్ర, నంద్ర ప్రసాద్, ఉరడీ సుదర్శన్‌రెడ్డి, పి.సంగయ్య, పి.మోహన్‌రావు, నందిగామ కృష్ణ, యండపల్లి వెంకట్రామయ్య, యామిని ఉపేందర్, పెండ్యాల సుమతి, తమ్మినేని వెంకట్రావు, పెంట్యాల నాగేశ్వరరావు, కోటి శ్రీనివాసరావు, వరగాని మోహన్‌రావు, దొడ్డ వెంకటప్పయ్య, సీతారాంరెడ్డి, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, ఏటుకూరి శ్రీనివాసరావు, వడ్లమూడి నాగేశ్వరరావు, జక్కంపూడి నాగేశ్వరరావు, కొప్పుల రామయ్య, కోటి శ్రీనివాస్‌రావు, కర్లపూడి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, తూమాటి నాగయ్య, గంగాధర్, పల్లె శ్రీనివాసరావు, నువ్వులు నాగేశ్వరరావు, వట్టికోట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి సదస్సుకు ఎస్బీఐటీకి ఆహ్వానం

నవతెలంగాణ-ఖమ్మం



నగరంలోని ఎస్బిఐటి ఇంజనీరింగ్ కళాశాలకు డిసెంబర్ 20న జరగబోయే 55వ బ్రిడ్జి సదస్సుకు ఆహ్వానం అందింది. ఈ మేరకు ఆహ్వాన పత్రికను ప్రత్యేకంగా అందించేందుకు ఐసీటీ అకాడమీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శరవాణన్ శుక్రవారం కళాశాలను సందర్శించి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణను మర్యాద పూర్వకంగా కలిశారు. కళాశాలలను, కార్పోరేట్ సంస్థలను అనుసంధానం చేసేందుకు నిర్వహించే ఈ బ్రిడ్జ్ సదస్సు వల్ల విద్యార్హతలు కలిగిన విద్యార్థులకు ఉద్యోగాల అన్వేషణకు ఒక వారధిగా ఉపయోగపడుతుందని శరవాణన్ పేర్కొన్నారు. తమ కళాశాలకు ఆహ్వానం అందడం పట్ల కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సదస్సు తమ విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దడంలో ఒక మంచి పరిణామం అని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.ధాత్రి మాట్లాడుతూ ఇటువంటి సదస్సులు భవిష్యత్తులో మరిన్ని జరగాలని, తమ కళాశాల గతంలోలాగే క్యాంపస్ ప్లేస్మెంట్స్ జిల్లాలో అగ్రగామిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. కళాశాల యాజమాన్యం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐసిటి అకాడమీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శరవాణన్, రాష్ట్ర హెడ్ బి. గోపాల్, ఐసిటీ రిలేషన్ షిప్ మేనేజర్ యస్‌కె. గౌస్పాషా, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అమిత్ బిందాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎవివి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ జె. రవీంద్రబాబు. డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'ముదిరాజుల ప్రధాన శత్రువు కాంగ్రెస్'

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల జనాభాలో అత్యధిక సంఖ్యను కలిగి ఉన్న ముదిరాజ్ జాతి ప్రజలను కాంగ్రెస్ పార్టీ తరతరాలుగా అనేక రూపాలలో వంచించిందని, ముదిరాజులు రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ సౌకర్యాన్ని అనుభవించకపోవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కారణమని, అందువల్ల తెలంగాణ రాష్ట్రంలో రాజకీయంగా ముదిరాజుల ప్రధాన శత్రువు కాంగ్రెస్ పార్టీగానే చూడాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ సలహాదారుడు పిట్టల రవీందర్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గతంలో అధికారంలో కొనసాగిన సమయంలో ముదిరాజులను బిసిడి గ్రూపులో చేర్చి తీవ్రమైన అన్యాయానికి గురిచేసిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఇటీవల కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట ప్రకటించిన నివేదికలో ముదిరాజులను బిసిడిలోకి మారుస్తామని హామీ ఇవ్వడం హాస్యాస్పదమన్నారు. రాసున్న కాలంలో ముదిరాజుల రిజర్వేషన్ సమస్యను పరిష్కరించేందుకు కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం మాత్రమే పరిష్కరిస్తుందని వాస్తవాన్ని కూడా ముదిరాజ్ జాతి ప్రజలు గ్రహించాలని తెలిపారు.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల వెంకట నరసయ్య ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావులు తదితరులు పాల్గొన్నారు.

మిత్ర ధర్మాన్ని పాటిద్దాం

- ఉమ్మడి అభ్యర్థులను గెలిపిద్దాం
- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



నవతెలంగాణ-ఖమ్మం

దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, సిపిఐ ఉమ్మడిగా పోటీ చేస్తున్నాయని, ఉమ్మడి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ విజ్ఞప్తి చేశారు. ఖమ్మం నియోజక వర్గ సిపిఐ సమితి సమావేశం శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. నియోజక వర్గ కన్వీనర్ ఎస్‌కె.జానిమియా అధ్యక్షతన జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ బిజెపి పాలనలో దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. మత పరమైన విభజన తీసుకువచ్చి రాజకీయ లబ్ది పొందెందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఇదే సమయంలో అవసరమైన ప్రతిసారి బిజెపికి -వంతపాడుతూ కేసిఆర్ తెలంగాణను పాలిస్తున్నారన్నారు. బయటకి వేర్వేరు పార్టీలుగా కనిపించిన బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం ఒకే తాను ముక్కలని తెలిపారు. ఇటువంటి స్థితిలో బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎంలను ఓడించేందుకు కాంగ్రెస్తో జట్టు కట్టామని ఆయన తెలిపారు. ఉమ్మడి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఖమ్మంలో సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తుమ్మల నాగేశ్వరరావును గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అజీజాపాషా, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహయ కార్యదర్శి దండి సురేష్, నాయకులు మహ్మద్ మౌలానా, జమ్ముల జితేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు బిజి క్లెమెంట్, చామకూరి వెంకటనారాయణ, మహ్మద్ సలాం, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ధన బలానికి- జన బలానికి మధ్య పోటీ...

సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం

పేదల పక్షపాతి ఎర్రజెండా.. : రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి వెంకట్..

నవతెలంగాణ కూసుమంచి



ఈనెల 30న జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో జన బలానికి -ధన బలానికి మధ్య పోటీ ఉండబోతుందని ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకుని , ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి తోడై వాళ్ళ సమస్యలు పరిష్కారానికి పోరాటాలు చేస్తున్న చరిత్ర ఎర్రజెండా పార్టీదే, అలాంటి పార్టీని ప్రజలు గెలిపించుకొని, డబ్బు రాజకీయాలను తిరస్కరించి జన రాజకీయాలను గెలిపించుకోవాలని పాలేరు నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు .శుక్రవారం మండలంలోని గట్టుసింగారం, పెరికసింగారం, జక్కపల్లి, జక్కేపల్లి కాలనీ, మల్లేపల్లి, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ ... పాలేరు నియోజకవర్గంలో బడా కాంట్రాక్టర్లు పోటీలో ఉన్నారని, వారు డబ్బు రాజకీయాల నిర్వహిస్తున్నారని, డబ్బుతోనే ప్రజల ఓట్లను కొనుగోలు చేసి గెలవచిన ధీమా వ్యక్తం చేస్తున్నారని, కానీ ప్రజలు దీనికి దీటుగా జన సమస్యల పైన జనాల కోసం పాటుపడే ఎర్రజెండా పార్టీలను గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ ఎన్నికల్లో పాలేరు లో ధన బలానికి జన బలానికి మధ్య పోటీ ఉంటుందని, ప్రజల కోసం పాటుపడే ఎర్రజెండాను గెలిపించాలని కోరారు.

ప్రజల పక్షపాతి ఎర్రజెండా..

దేశంలో, రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడు ఎక్కడైనా ముందుండేది ఎర్రజెండా పార్టీనే అని ముఖ్యంగా సిపిఎం పార్టీ ముందుంటుందని అలాంటి ప్రజాపోరాటం నిర్వహిస్తున్న ఎర్రజెండా పార్టీని రాష్ట్ర అసెంబ్లీకి పంపాలని తద్వారా సమస్యలు పరిష్కరానికి అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడే దమ్మున్న నాయకుడు తమ్మినేని నాయకుడిని మనం అసెంబ్లీ పంపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో సిపిఎం పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్, మండల ఇంచార్జీ బుగ్గవీటి సరళ, మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి , మండల కమిటీ సభ్యులు సభ్యులు శీలం గురుమూర్తి, మల్లేల సన్మత రావు,తోటకూరి రాజు, బిక్కసాని గంగాధర్, గన్య నాయక్, కర్ణబాబు, వీరారెడ్డి, బాసు నాయక్,టి.లింగయ్య, జవ్వాజి శీను, చీర్ల రాధాకృష్ణ, సర్పంచ్ పి.నాగేశ్వరరావు, ఆయా గ్రామ శాఖ కార్యదర్శులు ,పార్టీ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.



గొల్లపూడి రాజారావు వర్ధంతి

నవతెలంగాణ-ఎర్రుపాలెం

మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు గొల్లపూడి రాజారావు మూడవ వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ మండల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య మాట్లాడుతూ త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో రాజారావు లేక పోవడం పార్టీకి తీరని లోటన్నారు. సీపీఐ(ఎం) మధిర నియోజవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాల డుగు భాస్కర్ ఎన్నికల గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై తమ అమూల్యమైన ఓట్లు వేయాలని అదే రాజారావుకు మనమిచ్చే ఘనమైన నివాళులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు, దివ్వెల వీరాంజనేయులు, చిన్న కోటేశ్వరరావు, సామినేని సుబ్బారావు, షేక్ జానీ, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఖమ్మం

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలకు ఆకర్షితులై బోనకల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు అంతోటి జయకుమారి (వార్డ్ మెంబర్), గంగుల నాగరాజు, మంద కుటుంబరావు, గద్దల కరుణాకర్, తోటపల్లి వెంకటేశ్వర్లు, గుగులోతు వెంకటేశ్వర్లు(వెంకా), మందా వెంకటేశ్వర్లు, బిజెపికి చెందిన మరిదు నాగేశ్వరావు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో మాజీ కేంద్ర మంత్రి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్, జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, గ్రామ అధ్యక్షులు మరిదు శ్రీనివాసరావు, వార్డు మెంబర్ కనగాల నాని, బోనకల్ మండల వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ పాల్గొన్నారు.



ఎస్బీఐటీలో ఫ్లాగ్ డే సందర్భంగా విరాళాల సేకరణ

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం ఎస్బిఐటి కళాశాలలో ఎన్‌సీసీ ఫ్లాగ్ డే సందర్భంగా శుక్రవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్లకు కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ గుండాల ధాత్రితో పాటు పలువురు విద్యార్థులు తమ విరాళాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాజమాన్యం ఇటువంటి కార్యక్రమాలకు అండగా ఉంటూ ఎల్లవేళలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. తమ విద్యార్థులు కూడా ఇటువంటి కార్యక్రమాలు చేపడుతూ సమాజంలో తమ పాత్రను నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాలకు యాజమాన్యం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

ఆరు గ్యారంటీలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

- డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుంది
- సత్తుపల్లిలో రాగమయి గెలుపు తథ్యం
- నేడు ప్రియాంక గాంధీ రోడ్ షోను విజయవంతం చేయాలి
- డీసీసీబీ మాజీ చైర్మెన్ మువ్వా విజయబాబు

నవతెలంగాణ-సత్తుపల్లి

కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీ పథకాలను ఈ మూడు రోజులు ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని డీసీసీబీ మాజీ చైర్మెన్ మువ్వా విజయబాబు అన్నారు. శుక్రవారం సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌తో కలిసి మువ్వా విలేకర్లతో మాట్లాడారు. డిసెంబరులో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతోందని, సోనియాగాంధీ పుట్టినరోజు డిసెంబరు 9న ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుందన్నారు. సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి గెలుపు తథ్యమని, దాదాపుగా ఖాయమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే దళితబంధును అమలు చేయడమేగాక కుటుంబాలకు రూ. 12లక్షలు ఇవ్వడం జరుగుతుందని మువ్వా స్పష్టం చేశారు. రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తారన్నారు. సత్తుపల్లిని జిల్లాగా చేస్తామన్నారు. డాక్టర్ దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్స్ వల్ల ప్రభావిత ప్రాంతాల ఇండ్లు దెబ్బతిన్నాయని, అధికార పార్టీ నాయకులు వాటి గురించి పట్టించుకోలేదన్నారు. సింగరేణి గనుల కోసం భూములిచ్చింది మనమైతే ఉద్యోగాలు స్థానికేతరులకు దక్కాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సింగరేణి బాధితుల సమస్యలతో పాటు ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి చేస్తామని దయానంద్ అన్నారు.



ప్రియాంక గాంధీ రోడ్‌షోను విజయవంతం చేయాలి

శనివారం కల్లూరులో జరిగే అఖిల భారత కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ప్రియాంక గాంధీ రోడ్‌షోను విజయవంతం చేయాలని మువ్వా విజయబాబు, డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ కాంగ్రెస్ శ్రేణులను కోరారు. శుక్రవారం రాత్రికి ఆమె ఖమ్మంకు చేరుకొని బస చేస్తారన్నారు. ఉదయం ఖమ్మం, పాలేరులో రోడ్‌షో కార్యక్రమాల్లో పాల్గొని మధ్యాహ్నం 12 గంటలకు కల్లూరుకు చేరుకుంటారని వారు తెలిపారు. పార్టీ శ్రేణులు 11గంటల కల్లా కల్లూరు చేరుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, కొత్తూరు ప్రభాకరరావు, ఉడతనేని అప్పారావు, చల్లారి వెంకటేశ్వరరావు, నారాయణవరపు శ్రీనివాస్, మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మందపాటి ముత్తారెడ్డి, కౌన్సిలర్లు పద్మజ్యోతి, దూదిపాల రాంబాబు, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ తోట సుజలరాణి, సీపీఐ, టీడీపీ నాయకులు దండు ఆదినారాయణ, బొంతు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ

చిరుమర్రిలో ఎర్రజెండాలతో కవాతు

బాణాపురంలో విస్తృత ప్రచారం



నవతెలంగాణ-ముదిగొండ

మధిర నియోజకవర్గ సిపిఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని చిరుమర్రిలో ఎర్రజెండాలతో పార్టీ కార్యకర్తలు, నాయకులు శుక్రవారం ఉదయాన్నే కవాతు (ప్రభాతభేరి) భారీ సంఖ్యలో నిర్వహించారు. బాణాపురంలో సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి పాలడుగు భాస్కర్ సతీమణి సునీత ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా పనిచేస్తానన్నారు. అవకాశవాద డబ్బుల రాజకీయాలను ఓడించి ప్రజా నాయకులను ఎన్నుకోవాలన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఓట్ల జిమ్మిక్కులతో ప్రజల ముందుకు వస్తున్నారని, మాయమాటలు నమ్మి ఓట్లేస్తే మోసపోతారన్నారు. మధిరలో మూడుసార్లు గెలిచిన మల్లు భట్టి విక్రమార్క చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బండి పద్మ, మండల నాయకులు కోలేటి ఉపేందర్, సామినేని రామయ్య, టిఎస్ కళ్యాణ్, పంద్రకొల రాంబాబు, సామినేని రాంబాబు, చావగాని మాధవరావు, చింతకాయల రామారావు, మోర రామకృష్ణ, పల్లపాటి భద్రయ్య, బండి శేఖర్, ఇనప ఉపేందర్, చిరుమర్రి గ్రామ మాజీ సర్పంచ్ ఇనుప బాబు, నల్లగొండ యల్లేశ్వరరావు, లక్ష్మణ్ మరికంటి నరసింహారావు, మేడి రవి పాల్గొన్నారు.

బోడియతండాలో బీఆర్ఎస్ ఖాళీ

నవతెలంగాణ-కొణిజర్ల

మండల పరిధిలోని బోడియతండా గ్రామపంచాయతీలో దాదాపు బీఆర్ఎస్ ఖాళీ అయింది. స్థానిక బీఆర్ఎస్ నాయకుడు బాణోత్ పిచ్చయ్య అద్వర్యంలో ఉపసర్పంచ్ రాందాస్ నాయక్ తోపాటు నలుగురు వార్డు సభ్యులు వడ్తియా సునీత, జర్పుల పిట్టి, బాదావత్ శ్రీను, బాణోత్ లచ్చు, కూమారుడు వెంకన్నతోపాటు 150 కుటుంబాలకు చెందిన 500 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఎల్డీయం పార్లమెంట్ చైర్మన్ సూరంపల్లి రామారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా సూరంపల్లి రామారావు మాట్లాడుతూ అన్ని వర్గాలు ప్రజలకు కాంగ్రెస్ పార్టీలో న్యాయం జరుగుతుందన్నారు. వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్ గెలుపుని ఎవరూ అపలేరన్నారు.

తమ్మినేని గెలుపు అభివృద్ధికి మలుపు

నవతెలంగాణ -కూసుమంచి

మండలంలోని గైగొల్లపల్లి, చౌటపల్లి, నరసింహులగూడెం, పాలేరు, కూసుమంచి గ్రామాలలోని దళిత కాలనీలో తమ్మినేని విజయాన్ని కాంక్షిస్తూ గ్రూపు మీటింగులు, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి పాపిట్ల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న వ్యక్తి తమ్మినేని అన్నారు. కార్యక్రమంలో బాసిపొంగు మధు, చుంచు మహేష్, గోవింద చింటు, కరీశ విక్రమ్, చుంచు యాకోబు తదితరులు పాల్గొన్నారు



బీఆర్ఎస్‌లోకి చేరికలు

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కందాళ

నవతెలంగాణ-కూసుమంచి

మండలంలోని బోడియాతండా గ్రామ పంచాయతీ, బండ మీద తండా గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుంచి 40 కుటుంబాలు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో శుక్రవారం చేరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా కాకరవాయి, చంద్రుతండా, హస్నాబాద్‌కి చెందిన 32 కుటుంబాలను బీఆర్ఎస్‌లో చేరారు. వారికీ పార్టీ కండువా కప్పి కందాళ ఆహ్వానించారు.

కందాళ ఉపేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని మల్లాయిగూడెం, హాట్యా తండా, రాజు తండా గ్రామాల్లో ఇంటింటి తిరుగుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను, కందాళ వ్యక్తిగత సహాయ సహకారాలను వివరిస్తూ కందాళ సతీమణి విజయమ్మ ప్రచారం నిర్వహించారు.

కేసీఆర్ పాలనలోనే మధిర పట్టణం అభివృద్ధి

బీఆర్ఎస్ మధిర అభ్యర్థి లింగాల కమల్ రాజ్

నవతెలంగాణ-మధిర

కారు గుర్తుపై ఓటు వేసి ఒక అవకాశం ఇవ్వాలని తద్వారా మీ మధ్యనే అండగా నిలబడి అభివృద్ధి చేస్తానని, కేసీఆర్ఎస్ పాలనలోనే మధిర పట్టణం అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు కోరారు. శుక్రవారం మధిర టౌన్ లోని 4వ వార్డు నందు మున్సిపల్ చైర్మన్ మొండితోక లత జయకర్‌తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే మధిర పట్టణం అభివద్ధి జరిగిందని, మధిర పట్టణంలో వంద పడకల హాస్పిటల్ నిర్మాణం, మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటు, సహా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం, ఇండోర్ స్టేడియం ఏర్పాటు, మధిర పట్టణ సుందరీ కారణ లాంటి ఎన్నో అభివృద్ధి పనులను పూర్తి చేసుకున్నామన్నారు. మేము చేసినా అభివృద్ధిని చూపించే ఓట్లు అడుగుతున్నామన్నారు. ఎమ్మెల్యేగా భట్టి విక్రమార్క చేసింది ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అవకాశవాద రాజకీయాలను ఓడించండి

- సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి
- సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాదినేని రమేష్

నవతెలంగాణ-తల్లాడ

అవకాశవాద రాజకీయాలను ఓడించండి...సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి అని సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాదినేని రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం తల్లాడలోని దొడ్డ కృష్ణయ్య భవన్‌లో నిర్వహించిన సీపీఐ(ఎం) జనరల్ బాడీ సమావేశంలో మాదినేని రమేష్ మాట్లాడుతూ సీపీఐ(ఎం) అనేక ప్రజా ఉద్యమాలు చేసిందని ప్రధానంగా సాగునీటి కోసం రైతులు, వ్యవసాయ కార్మికుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించింది, అందులో ప్రధానంగా తమ్మినేని పాదయాత్ర తర్వాత వెలుగులోకి వచ్చిన దుమ్ముగూడెం ప్రాజెక్టుకు 2005 డిసెంబర్ నెలలో శంకుస్థాపన చేశారు, ఇంతవరకు ఆ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కానందున ఖమ్మం జిల్లాలో ఈ సంవత్సరం పంటలు ఎండిపోవటానికి ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు వైఖరి ప్రధాన కారణమని ఆరోపించారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చాక సంవత్సరంలో పూర్తి చేస్తాను అని హామీ ఇచ్చి ఇప్పటివరకు ప్రాజెక్టును పూర్తి చేయలేదన్నారు.

ఎన్నికలు రాగానే మోసపూరిత వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తున్న బిజెపి, బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. పార్టీ అభ్యర్థి మాచర్ల భారతి మాట్లాడుతూ ఈ ఎన్నికలు అవినీతికి నీతికి మధ్య జరుగుతున్న ఎన్నికలు అన్నారు. తనను గెలిపిస్తే నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో గళం ఎత్తి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్న హామీ ఇచ్చారు. మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, తమ్మిశెట్టి శ్రీను, నల్లమోతు మోహన్‌రావు, పులి వెంకట నరసయ్య, కళ్యాణం కృష్ణయ్య, సేలం పకీరమ్మ, సత్తెనపల్లి నరేష్, షేక్ మస్తాన్, షేక్ నన్నేసాహెబ్, జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.



ఉసిరికాయలపల్లి సర్పంచ్‌కు పితృవియోగం

- నిబద్ధత కల్గిన నాయకుడు దేవ్లా
- నివాళ్లర్పించిన సీపీఐ(ఎం) నాయకులు పోతినేని, నున్నా

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలం ఉసిరికాయపల్లి సర్పంచ్ బానోత్ బన్సీలాల్ తండ్రి బానోత్ దేవ్లా(85) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. దేవ్లాకు భార్య బిక్కెమ్మ, ఐదుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. సీపీఎం సీనియర్ నాయకులైన దేవ్లా మాజీ సింగరేణి కాలరీస్ కార్మికుడు. సింగరేణి కాలరీస్ కార్మికుడిగా కార్మికుల సమస్యలపై సీఐటీయు చేసిన అనేక పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఉసిరికాయపల్లి ప్రాంతంలో సీపీఎం చేపట్టిన భూ పోరాటం, కూలీలు, తునికాకు, జీతాగాళ్ల పోరాటంలో పాల్గొని పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారు. తుది వరకు సీపీఎం సభ్యుడిగా కొనసాగినా దేవ్లా అయన కుటుంబాన్ని కూడా అదే మార్గంలో నడిచేలా చేశారు. మూడో కుమారుడు బానోత్ బన్సీలాల్ ఉసిరికాయలపల్లి సీపీఎం సర్పంచ్‌లో కొనసాగుతున్నారు. బానోత్ దేవ్లా మృతి విషయం తెలుసుకున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఉసిరికాయలపల్లిలోని దేవ్లా మృతదేహంను సందర్శించి పార్టీ పతాకాన్ని ఉంచి నివాళ్లు అర్పించారు. దేవ్లా కుటుంబం పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. నిబద్దత గల నేత బానోత్ దేవ్లా అని అయన లేని లోటు కుటుంబానికికే కాక పార్టీకి తీరని లోటన్నారు. నివాళ్లు ఆర్పించిన వారిలో సీపీఎం రాష్ట్ర నాయకులు మూడు శోభన్, జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, అబ్దుల్ నబీ, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు మెరుగు రమణ, వజ్జా రామారావు, దాసరి మల్లయ్య, తలారి దేవప్రకాశ్, దాసరి సైదులు, వెంకన్న, గోపి, రాందాస్ శంకర్, మూడ్ జ్యోతి మోహన్ తదితరులు ఉన్నారు.



వైరా రిజర్వాయర్ ఆయకట్టుకు రెండు పంటలకు సాగునీరు అందిస్తాం

- అవినీతిపాలన, అవకాశవాద రాజకీయాలను ఓడించాలి
- సీపీఐ(ఎం) నాయకులు బుర్రి ప్రసాద్, బొంతు రాంబాబు
- పేదల బతుకు, భద్రతకు భరోసా ఎర్రజెండాను గెలిపించాలి
- సీపీఐ(ఎం) వైరా అభ్యర్థి భూక్యా వీరభద్రం

నవతెలంగాణ- వైరాటౌన్

సాగునీరు, గిట్టుబాటు ధరలు, వ్యవసాయ మార్కెట్ తదితర రైతుల సమస్యల నిత్యం పోరాడుతున్న సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంను వైరా ప్రజలు ఆదరించి గెలిపిస్తే కృష్ణ, గోదావరి, సాగర్ జలాలను వైరా రిజర్వాయరుకు తీసుకువచ్చి ఆయకట్టు భూములకు రెండు పంటలకు సాగునీరు అందించే బాధ్యత సిపిఐ(ఎం) తీసుకుంటుందని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. శుక్రవారం వైరా మండలంలోని పలు గ్రామాల్లో సిపిఐ(ఎం) వైరా అసెంబ్లీ అభ్యర్థి భూక్యా వీరభద్రం ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముసలిమడుగు గ్రామంలో అమరజీవి నర్వనేని సత్యనారాయణ స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన పలు సభలలో వారు మాట్లాడుతూ బోడేపూడి వెంకటేశ్వరరావు మూడు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన



కాలంలో రైతులకు అండగా నిలిచారని, ప్రభుత్వాల పైన ఒత్తిడి తెచ్చి ఒప్పించి, అర్ధరాత్రి కాలువ కట్టలపైన తిరిగి రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించిన చరిత్రను గుర్తు చేశారు. పోరాడి సాగునీటి ప్రాజెక్టులు సాధించిన కమ్యూనిస్టులను చైతన్యవంతమైన వైరా ప్రజలు ఆదరించాలని, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పైన ఓట్లు వేసి భూక్యా వీరభద్రంను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అవినీతి పాలన, అవకాశవాద రాజకీయాలను ఓడించాలని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల పక్షాన పోరాడే సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించాలని, కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉంటే పేద ప్రజలు, రైతులు, బుడుగు బలహీన వర్గాల పక్షాన మాట్లాడతారని, ప్రభుత్వం చేసే అవినీతి, అక్రమాలను నిలదీస్తారని అన్నారు. భూక్యా వీరభద్రంకు ప్రజా సమస్యల పైన పోరాడిన అనుభవం ఉందని, గిరిజనులు, రైతులు, కార్మికులు, కూలీలు, పేద ప్రజల సమస్యల మీద పోరాడుతున్న పోరాట యోధుడు భూక్యా వీరభద్రం అని కొనియాడారు. అభ్యర్థి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పేదల బ్రతుకు, భద్రతకు భరోసా ఎర్రజెండా అని, ప్రజా సమస్యల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధమ్ము, ధైర్యం ఉందని, తనను గెలిపిస్తే ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పనిచేస్తానని, ప్రజలందరి సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో ప్రజా గొంతుక అవుతానని, ప్రజా సంక్షేమం కోసం సామాజిక న్యాయం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల తరఫున నికరంగా నిలబడి నిజాయితీగా పోరాడుతున్న తన సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పైన ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయకులు బాజోజు రమణ, తూము సుధాకర్, బాణాల కష్ణమాచారి, మాగంటి తిరుమలరావు, ద్రోణాదుల నాగేశ్వరరావు, షేక్.జానీమియా, తోటకూర రామయ్య, మేడా శరాబంధి, గుడిమెట్ల మోహనరావు, షేక్.మొహిద్దీన్, షేక్.ఖాదర్, చింతనిప్పు చంద్రరావు, వాగదాని క్రిష్ణయ్య, కొల్లి వెంకటేశ్వర్లు, బాణాల క్రిష్ణమాచారి, నారికొండ అమరేందర్, ఎనమద్ది రామకష్ణ, దేవబత్తిని వెంకటేశ్వరరావు, షేక్.రెహానా, షేక్.పాతిమా, షేక్.మజీద్ బీ తదితరులు పాల్గొన్నారు

గ్రామాల్లో ముమ్మరంగా సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

కారేపల్లి : పేదలకు ఏ సమస్య వచ్చినా సీపీఐ(ఎం) అండగా ఉండి ముందుండి పరిష్కారం చూపుతుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర అన్నారు. వైరా నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించాలని కోరుతూ శుక్రవారం మాధారం, పాటిమీదిగుంపు, కారేపల్లి, ఎర్రబోడు, విశ్వనాధపల్లి గ్రామాల్లో సీపీఎం శ్రేణుల ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు తుమ్మోజు రాంమ్మూర్తి, గుర్రం వెంకటేశ్వర్లు, పాపినేని నాగేశ్వరరావు, దారావత్ సైదులు, రేగళ్ల మంగయ్య, యనమగండ్ల రవి, మద్దెల నాగయ్య, సూరబాక ధనమ్మ, దారావత్ సంతు, వల్లభినేని మురళి, వడ్డె రవి, శేరు వెంకటేశ్వర్లు, షేక్ చిన్న సైదులు, మాలోత్ రాంకోటి, కొండల్‌రావు, భారత లక్ష్మి, కొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సండ్ర గెలుపు కోసం మాజీమంత్రి సంభాని ప్రచారం

నవతెలంగాణ-కల్లూరు

మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్, ఎంపీపీ బీరవెల్లి రఘు ఆధ్వర్యంలో శుక్రవారం గడపగడపకు వెళ్లి వెంకట వీరన్నను గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని వివరిస్తూ గడప గడపకు ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు పెద్దబోయిన దుర్గాప్రసాద్, కొండూరు కిరణ్, ఏఎంసి వైస్ చైర్మెన్ కాటమనేని వెంకటేశ్వర్లు, సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, వల్లభనేని శ్రీనివాసరావు, వల్లభనేని రవికుమార్, కొదమసింహం వంశీ, పాగా బాబురావు, అడ్వకేట్ పప్పుల రత్నాకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లను కలిసిన బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర

నవతెలంగాణ-సత్తుపల్లి

బీఆర్ఎస్ సత్తుపల్లి అసెంబ్లీ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య శుక్రవారం ఉదయం 6గంటల నుంచే తన ఎన్నికల ప్రచారాన్ని షురూ చేశారు. పట్టణంలోని అర్బన్ పార్కు, జేవీఆర్ డిగ్రీ కళాశాల మైదానాల్లో వాకర్స్ కలుసుకొని కారు గుర్తుకు ఓట్లెయ్యాలని అభ్యర్థించారు. బస్టాండ్‌లోకి వెళ్లిన సండ్ర అక్కడ బస్సుల కోసం వేచిచూస్తున్న ప్రయాణికులను ఓట్లడిగారు. చౌరస్తా సెంటర్‌లో ఉన్న తాపీ వర్కర్ల అడ్డాకు చేరుకొని మేస్త్రిలు, వర్కర్లను ఓటెయ్యాలని అభ్యర్థించారు. అనంతరం బస్టాండ్ సెంటర్, పాతసెంటర్లలో ఉన్న టీస్టాల్స్ వెళ్లి ఓట్లెయ్యాలని కోరారు. మసీదులకు వెళ్లి ముస్లింలను కలుసుకొని కారు గుర్తుకు ఓట్లెయ్యాలని కోరారు.

ప్రయివేట్ విద్యా సంస్థల్లో సండ్ర ప్రచారం...



పట్టణంలోని పలు ప్రయివేట్ స్కూళ్లలో సండ్ర వెంకటవీరయ్య ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా స్కూళ్లలో పనిచేస్తున్న టీచర్లతో మాట్లాడారు. ప్రజల కోసం పనిచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలంటే కారు గుర్తుకు తప్పని సరిగా ఓటెయ్యాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మెన్ కూసంపూడి మహేశ్, ఆత్మ చైర్మెన్ వనమా శ్రీనివాసుదేవరావు, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, ఎస్కే చాంద్‌పాషా, అద్దంకి అనిల్‌కుమార్, గుండ్ర రఘువేంద్ర, ఎండీ.గఫార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే.రఫీ, మల్లూరు అంకమరాజు, వల్లభనేని పవన్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో సండ్ర మహాలక్ష్మి

సత్తుపల్లి అభివృద్ధి ప్రదాత సండ్ర వెంకటవీరయ్యను సత్తుపల్లి ప్రజలు గెలిపించాలని సండ్ర సతీమణి మహాలక్ష్మి కోరారు. శుక్రవారం పట్టణంలోని 2వ వార్డు పరిధిలోని ఆంజనేయస్వామి ఆలయం ప్రాంతంలో మహాలక్ష్మి బీఆర్ఎస్ శ్రేణులను వెంట తీసుకొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో కౌన్సిలర్లు దేవరపల్లి ప్రవీణ్‌కుమార్, మేకల భవాని, నాయకులు మాధురి మధు, రామిశెట్టి రాజేశ్వరి, ఇందిర, శోభ, కృష్ణవేణి, నాగమణి, రాణి, స్నేహ పాల్గొన్నారు.

బాజి హనుమంతు వారసుడు 'భాస్కర్'

- భట్టి, లింగాలను ఓడించి పాలడుగు భాస్కర్‌ను గెలిపించాలి
- భారీగా హాజరైన పార్టీ కార్యకర్తలు ప్రజలు
- ఎన్నికల ప్రచార సభలో సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు మందడపు సాయిబాబు

నవతెలంగాణ-ముదిగొండ

పీడిత, తాడిత ప్రజల సమస్యలపై ఎర్రజెండా నీడన ఉద్యమించి ప్రజా అభివృద్ధికి పాటుపడిన మాజీ ఎమ్మెల్యే బాజి హనుమంతు వారసుడు పాలడుగు భాస్కర్ ను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు మందడపు సాయిబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని యడవల్లి, పాతలక్ష్మీపురం, మాదాపురం గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. ప్రజల సొమ్మును దోచుకొని,దాచుకొని ఆడబ్బుల కట్టలతో ఓట్ల రాజకీయాలు చేస్తున్న అవకాశవాదులు భట్టి విక్రమార్క, లింగాల కమల్ రాజును అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి పాలడుగు



భాస్కర్‌ను అత్యధిక ఓట్లతో గెలిపించాలన్నారు. మధిరలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మల్లు భట్టి విక్రమార్క ప్రజలకు దూరంగా ఉంటూ మధిరను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారని ఆయన విమర్శించారు.మధిరలో గత ఎన్నికల్లో మధిరలో సిపిఐ(ఎం) ఎమ్మెల్యేలు బోడెపుడి వెంకటేశ్వరరావు, కట్టా వెంకటనరసయ్య హయాంలోనే మధిర అభివృద్ధి జరిగి ఆగిపోయిందన్నారు. నాడు అభివృద్ధిలో పురోగమించిన మధిర,నేడు అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క విధానాలపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ఎర్రజెండే మార్గమన్నారు. మూడుసార్లు ఓడిపోయిన లింగాల కమల్ రాజు పార్టీలు మారే అవకాశవాది అయ్యారన్నారు. సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మధిరలో ఎర్రజెండా నీడన చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క చేసిన అభివృద్ధి రోడ్లను పరిశీలిస్తే అర్థమవుతుందన్నారు. మధిరలో ఎర్రజెండాను ఎగరవేసేందుకు ప్రతి కార్యకర్త సైనికులై పనిచేయాలన్నారు. పాలడుగు భాస్కర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించి సుత్తికొడవలి నక్షత్రాన్ని నింగిలో ఎగరవేయాలన్నారు.డబ్బు కట్టలు, అవకాశవాదంతో ఎన్నికల గారడితో మాటలు చెప్పి నటించే వాళ్లను నమ్మొద్దన్నారు.ప్రజల కోసం పనిచేసే ప్రజా నాయకులు పాలడుగు భాస్కర్‌ను గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి పాలడుగు ముందడుగు వేస్తారన్నారు.తొలుత ఆయా గ్రామాల్లో పాలడుగు భాస్కర్‌కు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, నాయకులు భారీ సంఖ్యలో హాజరై పూలతో ఘనస్వాగతం పలికి,కుంకుమ బొట్లు పెట్టి హారతి పళ్లాలతో దీవించారు.కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్, బండి పద్మ, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, నాయకులు మందరపు వెంకన్న, యరకల సైదులు,యరకల ఉపేందర్, చెరుకుపల్లి ముత్తయ్య, పడిశాల స్వామి, నల్లమోతు సురేష్, డి సురేష్, యడవల్లి గ్రామ మాజి సర్పంచ్ యరకల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బోనకల్ : ప్రజా పోరాటాల నాయకుడు సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గం అభ్యర్థి పాలడుగు భాస్కర్‌ను గెలిపిద్దామని సిపిఎం నాయకులు, కార్యకర్తలు ఓటర్లను కోరారు. మండల పరిధిలోని ముష్టికుంట, రామాపురం గ్రామాలలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, దొప్ప కొరివి వీరభద్రం, కొమ్మినేని నాగేశ్వరరావు మాజీ సర్పంచ్ కొమ్ము శంకర్రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ రాజ్యసభ సభ్యురాలు బందాకారత్ శనివారం రావినూతల గ్రామంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని ఈ సభకు ముష్టికుంట గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు కదిలి రావాలని వారు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు శ్రేణులు సానుభూతి పరులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సీపీఐ(ఎం)తోనే సాధ్యం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కనకయ్య

నవతెలంగాణ-చంద్రుగొండ

ప్రజాసంఘాలు బలపర్చిన అశ్వారావుపేట నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి పిట్టల అర్జున్ రావు గెలుపు కోసం ఓట్లు అభ్యర్థిస్తూ అభ్యర్థి పర్యటన శుక్రవారం చుంద్రుగొండ మండల ప్రజలు బైకులతో ర్యాలీగా వెళ్లి ఘనస్వాగతం పలికారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే సీపీఐ(ఎం) అభ్యర్థి గెలవాలని, తమ సంపూర్ణ మద్దతు మీకే ఉంటుందని, అభ్యర్థి పిట్టల అర్జున్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే మన ఓట్లు అంటూ బిగ్గరగా నినదిస్తూ ప్రజలు పూల వర్షం కురిపించారు. తిప్పనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను గత మూడు సార్వత్రిక ఎన్నికల్లో గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి చేసింది శూన్యం అన్నారు. డిగ్రీ కళాశాల, వంద పడకల ఆసుపత్రి, ఎస్టీఓ, ఆర్డీవో, సెంట్రల్ లైటింగ్ వంటి అభివృద్ధి పనులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పనితీరు వల్లే ఇంతకాలం ఆగిపోయాయని అన్నారు. రాష్ట్రంలో పోడు భూములకు పట్టాలు సాధించిన ఘనత పార్టీ పోరాట ఫలితమే అన్నారు. గ్రామపంచాయతీల్లో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని, నిధులు లేక అప్పులు చేయాల్సిన దుస్థితి దాపురించిందని అన్నారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబడిందని తాము గెలిస్తే అభివృద్ధి చేసి



చూపిస్తామని అన్నారు. డబ్బు పంపిణీ, మద్యం పంపిణీ చేస్తూ, రకరకాల మోసపూరిత వాగ్దానాలతో అవకాశవాద రాజకీయాలు చేసే రాజకీయ పార్టీల అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. బీజేపీ కూటమిలోని పోటీలో నిలిచిన రాజకీయ పార్టీలకు డిపాజిట్లు కూడా దక్కవని అన్నారు. 2009లో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి వగ్గెల మిత్రసేనకి 45 వేల ఓట్లు వస్తే, సీపీఐ(ఎం) పార్టీకి 41 వేల ఓట్లు పోలయ్యాయని అన్నారు. కాంగ్రెసు, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయాలను విషపూరితం చేసాయని, ప్రత్యామ్నాయ రాజకీయ విధానాలతో నిత్యం ప్రజాసమస్యలపై పనిచేసే సీపీఐ(ఎం) అభ్యర్థులను అసెంబ్లీకి పంపాలని కోరారు. అనంతరం సత్యనారాయణపురం, రేపల్లెవాడ, సుంకర, తుంగారం, గానుగపాడు, పోగలగూడెం, రవికంపాడు, గుర్రాయి గూడెం, బెండలపాడు, ఆయన పాలెం ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, మండల కార్యదర్శి ఎ.రామిరెడ్డి, మండల కమిటీ సభ్యులు, రాయి రాజా, వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, మోహన్ రావు తిరుమలయ్య, దాసరి సీతారాములు, వెంకటాచారి, భద్ర రావు, సర్పంచ్ కాకా సీత, హనుమంతరావు, చల్లపల్లి రాజా తదితరులు పాల్గొన్నారు.

మండలంలో అర్జున్ పర్యటన

అన్నపురెడ్డిపల్లి : ప్రజల కోసం పోరాడే జెండా ఎర్రజెండా అని, సిద్ధాంతం కోసం పని చేసే పార్టీ సీపీఐ(ఎం) అని, అలాంటి పార్టీ నాయకులు అశ్వారావుపేట నియోజక ఎమ్మెల్యే అభ్యర్థి పిట్టల అర్జున్ రావుని గెలిపించాలని పార్టీ జిల్లా సభ్యులు కొండపల్లి శ్రీధర్ కోరారు. మండలంలో పలు గ్రామాల్లో అర్జున్ పర్యటించి విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు పక్షాన పోరాడే జెండా ఎర్రజెండా అని రంగులు మార్చే నాయుకులు వస్తుంటారు, పోతుంటారని వారు ఎప్పుడూ కనపడరని, పెద ప్రజల కోసం పని చేసేది పిట్టల అర్జున్ మాత్రమే అన్నారు. పేదల పక్షానే నిలబడి వున్నానని ఒక్క ఛాన్స్ ఇస్తే చట్ట సభల్లో ప్రశ్నించే గొంతుకు అవుతానని అర్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయుకులు రామకృష్ణ, నాగేశ్వరావు, మండల కార్యదర్శి వెంకటరత్నం, యస్.యఫ్.ఐ నాయుకులు రామ్ చరణ్, ఆదినారాయణ, కోటయ్య, నర్సమ్మ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన అచ్యుతాపురం సర్పంచ్

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే పొదెం

నవతెలంగాణ-దుమ్ముగూడెం

మండలంలోని అచ్యుతాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ తెల్లం కృష్ణ వేణి శుక్రవారం భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అచ్యుతాపురం పంచాయతీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన తర్వాత గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. దీంతో పాటు కె. దుమ్ముగూడెం, గంగోలు, నడికుడి, ఢీ కొత్తగూడెం చెందిన పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరయ్య మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అచ్చుతాపురం, కె.దుమ్మగూడెం గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి అధ్యక్షులు బత్తుల శోభన్ బాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక శ్రీనివాసరావు (అబ్బులు), గంగోలు సర్పంచ్ మడకం చంద్రశేఖర్, సీనియర్ నాయకులు కుంజా శ్రీను, తెల్లం వెంకటేష్, యూత్ లీడర్ పొడుతూరి చిన్నబాబు, నల్లగట్ల రమేష్, గద్దల శ్రీను, నల్లగట్ల ముని కుమార్, పొడుతూరి శివ, శోభన్, కళ్యాణ్ తదితర యువకుల ఆధ్వర్యంలో పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

జారె గెలుపు ఎప్పుడో ఖాయం అయ్యింది

- మెజారిటీ పైనే మా ఆశ
- పొంగులేటి మాదురీ రెడ్డి

నవతెలంగాణ-దమ్మపేట

ప్రజలు ఆప్యాయత, అభిమానం, వారు జారె ఆదినారాయణకు పడుతున్న నీరాజనాలు చూస్తూ ఉంటే అశ్వారావుపేట నియోజకవర్గంలో జారె ఆదినారాయణ గెలుపు ఎప్పుడో ఖాయం అయ్యిందని మెజారిటీపైన మా ఆశ అంతా అని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురీ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రువారం మండల కేంద్రంలో సీపీఐ బలపరచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జారె ఆదినారాయణ విజయాన్ని కాంక్షిస్తూ ఆమె ఇంటింటికీ తిరుగుతూ జారె ఆదినారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మహిళలను బొట్టుపెట్టి ఓట్లను అభ్యర్థించారు. అనంతరం దమ్మపేటలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆమె మాట్లాడారు. మాజీ ఎంపీపీ



పానుగంటి సత్యం మాట్లాడుతూ జారె ఆదినారాయణ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త టీడీపీ,, సిపిఐ, వైయస్ఆర్‌టిపి, టిజెయస్, అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ భారీ మెజారిటీతో గెలిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, టీడిపి, వైయస్ఆర్‌టిపి, టిజెయస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయండి

- దుగ్గి కృష్ణను గెలిపించండి
- మాజీ ఎంపీ మిడియం బాబురావు
- నీతి, నిజాయితీని గెలిపించండి : అభ్యర్థి దుగ్గి కృష్ణ

నవతెలంగాణ-టేకులపల్లి

ఈ నెల 30న జరిగే తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో ఇల్లందు అసెంబ్లీ నిజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థిగా దుగ్గి కృష్ణ పోటీ చేస్తున్నారని వారి ఎన్నికల గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భద్రాచలం మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబురావు, పార్టీ ఇల్లందు నియోజక వర్గ అభ్యర్థి దుగ్గి కృష్ణ ఓటర్లను శుక్రవారం కోరారు. టేకులపల్లి మండలంలో ప్రచారంలో భాగంగా రోళ్ల పాడు, 9వ మైల్ తండ, టేకులపల్లి, కోయాగుడెం, లచ్చ



గూడెం, క్రిష్టరం, బోడు, బొడు కొత్తగూడెం, కొప్పురాయి, రామచంద్ర పేట, ఏర్రాయి గూడెం, కుంటల్ల తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వార్థ రాజకీయాలతో పార్టీలు మార్చుకుంటూ ఎన్నికల్లో ఓటర్లను మభ్యపెట్టడానికి వస్తున్నారని, ప్రజల కోసం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఓసీ నిర్వాసితుల సమస్యలపైన, పోడు భూములకు హక్కుల కల్పించడానికి, సీత రామ ప్రాజెక్ట్ ద్వారా తాగు, సాగు నీళ్లను అందించాలి అనేక పోరాటాలు సీపీఐ(ఎం) నిర్వహించిందని అన్నారు.

అసెంబ్లీలో కమ్యూనిస్టులు లేకపోవడం వలన ప్రజా వ్యతిరేక బిల్లులు ఆమోదిస్తున్నారని అసెంబ్లీలో కమ్యూనిస్టులు ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. నియో జకవర్గంలో గతంలో గెలిచిన అభ్యర్దులు తమ స్వలాభం కోసం పార్టీలు మరారని దాని వలన ప్రజలకు ఒరిగిందేమీలేదని అన్నారు. దుగ్గి కృష్ణ గెలవడం ద్వారా నియోజక వర్గం అభివృద్ధి అవుతుందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు ఈసం నర్సింహారావు, కే.వీరన్న, అంబటి శ్రీనివాస్ రెడ్డి, వజ్జ సురేష్, భాదవత్ శ్రీను, గుండా వెంకటరెడ్డి, పునెం స్వామి, కుంజా రమేష్, కొడేం బోస్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే ప్రగతి పరుగులు

- ప్రభుత్వ విప్ రేగా

నవతెలంగాణ-బూర్గంపాడు

సీఎం కేసీఆర్ తోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. శుక్రవారం రేగా ఎన్నికల ప్రచార భాగంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, టీడీపీ పార్టీ శ్రేణులతో కలిసి సారపాక ఐటీసీ గేట్, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం, బూర్గంపాడు, మొరంపల్లి బంజర, జింకలగూడెం, టేకుల చెరువు, సోంపల్లి, బుడ్డగూడెం, పినపాక పట్టి నగర్, అంజనా పురం, ఉప్పాసాక, లక్ష్మీపురం, గ్రామాలలో పర్యటించారు. అదేవిధంగా పలు ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో



తెలంగాణ ప్రజల దశ దిశను మారుతుందన్నారు. 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యేగా నన్ను మీ బిడ్డగా ఆశీర్వదించి ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సొసైటీ అధ్యక్షులు బిక్కసాని శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పార్టీ యువజ విభాగం మండల అధ్యక్షులు గోనెల నాని, మాజీ ఎంపీటీసీ సభ్యులు వల్లూరి పల్లి వంశీకృష్ణ, పార్టీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నల్లా సురేష్ రెడ్డికి అరుదైన గౌరవం

- యూఎస్ఏ వైస్ ప్రెసిడెంట్ కమలహారిస్ పర్సనల్ ఈవెంట్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-పాల్వంచ

పాల్వంచకు చెందిన ప్రముఖులు, శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండర్, చైర్మెన్ నల్లా సురేష్ రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా వైస్ ప్రెసిడెంట్ కమలహారిస్‌ను ఈయన వైట్ హౌస్‌లో కలవనున్నారు. కమలహారిస్ తన పర్సనల్ ఈవెంట్లో సన్నిహితులతో కలిసి



నిర్వహించే ఈ సమావేశానికి హాజరుకావాలని నల్లా సురేష్ రెడ్డికి ఆహ్వానం అందింది. గత ఏడాది డిసెంబర్లో కమలహారిస్ భేటీ అయిన సురేష్ రెడ్డికి మరోసారి కలిసే అవకాశం రావడం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాళ్ల బండి కృష్ణమూర్తి, రామకృష్ణ, సందుపట్ల శ్రీనివాస్ రెడ్డి, గడ్డం రవీందర్ రెడ్డి, హరిబాబు, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్, ఎన్ఆర్ఎస్ సభ్యులు కలాం అహ్మద్, పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మళ్ళీ కేసీఆరే ముఖ్యమంత్రి

- ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

నవతెలంగాణ-చంద్రుగొండ

మూడవసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని అశ్వారావుపేట బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని రావికంపాడు, దుబ్బతండా, పోకలగూడెం, వెంకటియాతండా, బాల్యతండా, కరిశెలబోడు, మంగయ్యబంజర్ గ్రామాల్లో ఆయన శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, నాయకులు బాణోత్ పద్మావతి, భూక్యా ప్రసాద్. సున్నం నాగమణి, వగ్గెల పూజలు మెచ్చాతో కలిసి ఎన్నికల ప్రచారరథంపైనుండి ప్రజలకు అభివాదం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో జేడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి, వార వెంకటేశ్వరరావు, మెడా మోహన్రావు, భూపతి శ్రీనివాసరావు, చీదళ్ల పవన్బాబు, సత్తి నాగేశ్వరరావు, సూరా వెంకటేశ్వర్లు, గుగులోతు శ్రీనివాస్ పాల్గొన్నారు.



మండలంలో త్రిముఖ పోటీ

ప్రచారంలో దూసుకుపోతున్న కారం

నవతెలంగాణ-చర్ల

ఈ నెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలో ముక్కోట పోటీ కొనసాగుతుందని పలువురు రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. నిన్న మొన్నటిదాకా పొత్తుల కోసం వేచి చూసిన సీపీఐ(ఎం) తనదైన శైలిలో ప్రచారం ముమ్మరం చేసి ఆతిధ్య పార్టీలకు ముచ్చెమటలు పట్టిస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు. నవంబర్ మొదటివారం వరకు ఒక లెక్క కారం పుల్లయ్య నామినేషన్ వేసిన దగ్గర నుండి మరో లెక్క అని భద్రాచలం నియోజకవర్గం తలపిస్తుందని యువకులు చర్చించుకుంటున్నారు. గత 10 సంవత్సరాల నుండి ప్రశ్నించే గొంతుక లేక అసెంబ్లీ వెలవెలబోతుందని కారం పుల్లయ్య లాంటి యువకుడిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని అసెంబ్లీకి పంపించుకుంటే ప్రజా సమస్యలు తీరుతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. గడిచిన పది సంవత్సరాల నుండి అసెంబ్లీలో సీపీఐ(ఎం) శాసనసభ్యులు లేకపోవడంతో దేవుడులేని ఆలయం వలే అసెంబ్లీ తయారయిందని సీనియర్ రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. భద్రాచలం డివిజన్లో 8సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన సీపీఐ(ఎం) అభ్యర్థులు భద్రాచలం డివిజన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ అభివృద్ధి చేశారని మధ్యలో వచ్చిన కొన్ని పార్టీల ఎమ్మెల్యేలు నా ఇంటికి వస్తే ఏమిస్తావు మీ ఇంటికి వస్తే ఏం పెడతావనే రీతిలో జేబులు నింపుకున్నారే తప్ప భద్రాచలం నియోజకవర్గం



చేసింది ఏమీ లేదని డివిజన్ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి.

బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ కండ్లల్లో ఘాటైన కారం చల్లనున్న కారం పుల్లయ్య

ధన బలంతో ఓట్లను సంతలో సరుకులు వలె కొనుగోలు చేయవచ్చని భావించిన బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కళ్ళల్లో కారం పుల్లయ్య కారం చల్లుతారని భద్రాచలం నియోజకవర్గం ప్రజలు విశ్వసిస్తున్నారు. సున్నం రాజయ్య, కుంజా బొజ్జి వరసత్వాన్ని అందపుచ్చుకొని వారి నీతి నిజాయితీ క్రమశిక్షణ, నిబద్ధతను ఆవలింపు చేసుకున్న కారం పుల్లయ్య గెలుపు నల్లేరు మీద నడకేనని అన్నట్టు పలువురు చర్చించుకుంటున్నారు. సుమారు 23 సంవత్సరాల నుండి ప్రజాక్షేత్రంలో ఉండి ఎన్నో పోరాటాల్లో పాలుపంచుకున్న కారం పుల్లయ్య బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా సీపీఐ(ఎం) నేతృత్వంలో భద్రాచలం నియోజకవర్గ ప్రజల ఆదరణ, ఆశీస్సులతో అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆదివాసీలకు పోడు పట్టాల ఇప్పించుటలో, గిరిజన, గిరిజనేత్రులకు మౌలిక సదుపాయాల కల్పనలో, తునికాకు బోనస్ ఇప్పించుటలో తనదైన స్టైల్లో కారం పుల్లయ్య అహర్నిశలు కృషి చేస్తారని పలువురు గిరిజన పెద్దలు బాహాటంగా చర్చించుకుంటున్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న పుల్లయ్య

ప్రజా ఆదరణ కలిగిన సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి కారం పుల్లయ్య ప్రచారం భద్రాచలం డివిజన్లో జెట్ స్పీడ్‌లో దోచుకుపోతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. వేకువ జాము నుండి రాత్రి 11 గంటల వారకు కూడా అలుపెరగకుండా సైతం ప్రతి ఇంటికి వెళ్లి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ప్రచారం ముమ్మరం చేస్తున్నారు.

పుల్లయ్య గెలుపు...మా అభివృద్ధికి మలుపు

నిరుపేద గిరిజనులమైన మా ఆదివాసీల సమస్యలు తీరాలంటే సీపీఐ(ఎం) పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య అత్యధిక మెజార్టీతో గెలవాలి. నూటికి నూరుపాళ్ళు ఆయన గెలిచినప్పుడే మా అభివృద్ధికి మలుపు చేకోరుతుంది. గిరిజన గిరిజన ఇతరులందరూ ఏకతాటి పైకి వచ్చి భద్రాచలం నియోజకవర్గంలో కారం పుల్లయ్యను గెలిపించాలి.

– పూసుగుప్ప మాజీ సర్పంచ్ ఉయిక రామకృష్ణ

విగ్రహ ప్రతిష్ఠలో ఇల్లందు ఎమ్మెల్యే

నవతెలంగాణ-టేకులపల్లి



మండల కేంద్రంలోని శ్రీభవాని శంకర స్వామి సహిత, శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో శ్రీసోమలింగేశ్వర స్వామి, జంట నాగులు, అభయాంజనేయ స్వామి, శ్రీ సరస్వతి దేవతల శిలా విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ వేడుకల్లో ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప స్వామి భక్తులకు, గ్రామస్తులకు ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



అంగరంగ వైభవంగా క్షీరాబ్ది ద్వాదశి వేడుకలు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

అహెూబిల మఠం వేదికగా క్షీరాబ్ది ద్వాదశి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అహెూబిలమఠం ప్రధాన అర్చకులు డా.కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ సాగర మధనం నుండి శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ఆవిర్భావం చెందిన రోజే ఈ క్షీరాబ్ది ద్వాదశి అని అమ్మవారి సంపూర్ణ అనుగ్రహం ప్రతి ఒక్కరికీ ఉండాలనే సంకల్పంతో ప్రతి యేటా కార్తీక మాసంలో తొమ్మిది రోజులపాటు ఈ ఉత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదన్నారు. అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా గత తొమ్మిది రోజులుగా అమ్మవారికి కుంకుమ పూజలు, శ్రీ మహాలక్ష్మి యాగాన్ని నిర్వహించడం జరిగినదని అన్నారు. ద్వాదశిని పురస్కరించుకొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజాది కార్యక్రమాలను నిర్వహించి శ్రీ సుదర్శన సహిత లక్ష్మీ అమ్మవారి యాగాన్ని నిర్వహించి సుమారు 2000 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అహెూబిల మఠం ప్రధాన అర్చకులు డా.కృష్ణ చైతన్య స్వామి వేద పండితులు శ్రీనివాస శర్మ, శ్రీధర్ శర్మ, అర్చకులు పవన్, నవీన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

హరిప్రియను గెలిపించాలని వికలాంగులు ర్యాలీ

- బీఆర్ఎస్‌తోనే బతుకులు బాగుపడ్డాయి : మడత

నవతెలంగాణ-ఇల్లందు



రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వికలాంగుల బతుకుల్లో వెలుగులు నిండాయని మాజీ మున్సిపల్ చైర్మెన్‌పర్సన్, 8వ వార్డు కౌన్సిలర్ మడత రమ వెంకట్ గౌడ్ అన్నారు. శుక్రవారం సీతారామ థియేటర్ వెనుక గల దర్గా నుంచి వికలాంగుల ర్యాలీ ప్రారంభించారు. జగదంబసెంటర్, జెకె కాలనీ, సుభాష్ నగర్ ఏరియా నుండి పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ గోవింద సెంటర్ నుంచి మీదిగా సబ్ జైల్ ఎదురుగా రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికలాంగుల ఆహ్వానం మేరకు విచ్చేసిన మడత వెంకట్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి జరిగింన్నారు.

రేగా గెలుపునకు తెలంగాణ దళిత సమితి కృషి

నవతెలంగాణ-మణుగూరు

తెలంగాణ దళిత సమితి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గం అభ్యర్థి రేగా కాంతారావు గెలుపుకై విస్తృత ప్రచారం నిర్వహించారు. శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సుధాకర్ ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులు, తెలంగాణ దళిత సమితి మండల అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు గద్దల బాబురావుని ఇన్చార్జిగా నియమించారు.

వ్యవస్థాపక అధ్యక్షులు వి.శ్రీను మాట్లాడుతూ పినపాకలో విస్తృతంగా పర్యటించి రేగా కాంతారావు 50 వేల కోట్ల మెజార్టీతో గెలవబోతున్నారని అన్నారు. మణిబాబు ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు బాబురావు, మెరుగు నిర్మల కుమార్, బాలాజీ, గద్దల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పథకాలు దేశానికే దిక్సూచి

- మళ్లీ కేసీఆర్ వస్తేనే ప్రజలు సంక్షేమం
- బీఆర్ఎస్ రాష్ట నాయకులు ఎడవల్లి కృష్ణ
- కారు గుర్తుకు ఓటు వేసి వనమాను
- అత్యధిక మెజారిటీతో గెలిపించాలి
- ప్రచారంలో దూసుకుపోతున్న
- ఎడవల్లి నవీన్ చందు నాయక్
- ఎడవల్లి సమక్షంలో పలువురు
- బీఆర్ఎస్‌లో చేరిక





నవతెలంగాణ-పాల్వంచ

ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని, మళ్లీ కెసిఆర్ వస్తేనే ప్రజలకు సంక్షేమం అందుతాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎరవెల్లి కృష్ణ అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోసం ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఎడవెల్లి నవీన్ చందు నాయక్ విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాల్వంచ జయమ్మ కాలనీ,శ్రీనివాస కాలనీ నుండి కొంత మంది నాయకులు బిఆర్ఎస్ పార్టీలో రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో వనమా వెంకటేశ్వరరావు చేసిన అభివృద్ధి కనిపిస్తుందని, కేసీఆర్ కొత్తగూడెం మీద ప్రత్యేక దృష్టితో వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని మళ్లీ వనమా గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. కొత్తగూడెం పాల్వంచ పట్టణంలో అనేక రకాల అభివృద్ధి పనులు జరిగాయని అవి కళ్ళముందే ప్రజలకు కనపడుతున్నాయని చెప్పారు. మళ్లీ వనమా వెంకటేశ్వరరావు గెలిస్తేనే మనకు అభివృద్ధి కొనసాగుతుందని, కావున ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి వనమా వెంకటేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా చందు నాయక్, చింత నాగరాజు, కనకేష్, చంద్రగిరి చేరిన వారిలో సత్యనారాయణ, కుర్సం రమేష్ ఆదివాసీ టౌన్ అద్యక్షులు, కూర్సం శివ, శెట్టిపల్లి వెంకట్, కాటం రాజు, సుబ్బారావు, కాంతారావు, వేముల శ్రీను, రామారావు, మరియు వారి మిత్ర బృందం చేరారు.



నన్ను గెలిపించండి... పాల్వంచలో 8 స్టేజ్ నిర్మించే బాధ్యత నాది

- సీపీఐ అభ్యర్థి కూనంనేని

నవతెలంగాణ-పాల్వంచ

నన్ను గెలిపించండి పాల్వంచలో 8 స్టేజ్ నిర్మించే బాధ్యత నాది అని కాంగ్రెస్, సీపీఐ(ఎం), టీడీపీ, తెలంగాణ జన సమితి, సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా బలపర్చిన సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం స్థానిక కేటీపీఎస్ అంబేడ్కర్ సెంటర్ వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్వంచలో ఏర్పాటు చేయాల్సిన స్టేజ్‌లను తాజా, మాజీ ప్రతినిధులు కృషి చేయలేదని, తనను రానున్న ఎన్నికలలో గెలిపిస్తే 8 స్టేజ్ నిర్మించే బాధ్యత తీసుకుంటాను అని తెలిపారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వీటీడీఏ ద్వారా స్థానికులకు అనేక మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించానన్నారు. ఈ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న కొంతమంది నాయకులు తాము అభివృద్ధి చేశామంటే తమ అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటూ ప్రజలను మాయబుచ్చేందుకు తిరుగుతున్నారన్నారు. ప్రజలు వారి మాటలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ, టీడీపీ, తెలంగాణ జన సమితి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వికలాంగులు, వయోవృద్ధులకు ఇంటి నుండి ఓటుహక్కుకు అనూహ్య స్పందన

- ఒక్కరోజే 701 మంది ఓటు హక్కు వినియోగం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అలా

నవతెలంగాణ-పాల్వంచ

వికలాంగులు, 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు ఇంటి నుండి ఓటుహక్కు వినియోగానికి అవకాశం కల్పించగా గురువారం వరకు 701 మంది ఓటుహక్కు వినియోగించుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అలా తెలిపారు. జిల్లాలో వికలాంగులు, వయోవృద్ధులు 766 మందికి ఫారం 12 డీ ద్వారా హెూం ఓటింగ్‌కు అవకాశం కల్పించినట్లు చెప్పారు. హెూం ఓటింగ్ నిర్వహణకు 35 టీములు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గురువారం వరకు 701 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని, మిగిలిన 65 మంది హెూం ఓటర్లు ఈ నెల 24 తేదీలోగా హెూం ఓటింగ్ వినియోగించుకోడానికి అవకాశం ఉన్నట్లు చెప్పారు. హెూం బ్యాలెట్ వినియోగానికి పటిష్ట బందోబస్తు, వీడియో గ్రఫీ నడుమ ఓటుహక్కు వినియోగానికి చర్యలు తీసుకునున్నట్లు చెప్పారు. హెూం ఓటింగ్



సమాచారాన్ని అన్ని రాజకీయ పార్టీలకు అందించినట్లు ఆమె పేర్కొన్నారు. ఇంటి నుండి ఓటు హక్కు వినియోగానికి ఎన్నికల సంగం నియమ, నిబంధనలు మేరకు షెడ్యూల్ తయారు చేశామని, అట్టి షెడ్యూల్ ప్రకారం హెూం ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఓటరు స్లిప్పులు 966439 మంది ఓటర్లుకు పంపిణీ చేయాల్సి ఉండగా గురువారం వరకు 921686 పంపిణీ చేశామని, మిగిలిన 44753 ఓటరు స్లిప్పులు రేపటితో పూర్తి చేయనున్నట్లు ఆమె చెప్పారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో కళాశాల ఏర్పాటు చేస్తాం

- ఎంపీ బండి పార్థసారథిరెడ్డి

నవతెలంగాణ-దమ్మపేట

మండలం కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక విద్యార్థినీ, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఎన్నికలతో సబంధంలేకుండా 2024 డిశంబర్ నెలాఖరుకల్లా మండలం కేంద్రంలో తన వ్యక్తిగత ఖర్చులతో కళాశాలను ఏర్పాటు చేస్తానని రాజ్య సభ ఎంపీ బండి పార్థసారధి రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం దమ్మపేట మండలం కేంద్రంలో బీఆర్‌యస్ పార్టీ బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి రాజకీయ మచ్చలేని మెచ్చా నాగేశ్వరరావును ఈ ప్రాంతం మరింత అభివృద్ధి జరగాలంటే మరొక్కసారి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌యస్ పార్టీ కార్యకర్తలు సైనికులుగా పనిచేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని బూత్ కమిటీల పనితీరును బట్టి ఎన్నికల అనంతరం తాను బహుమతులు ప్రకటిస్తానని పేర్కొన్నారు. అనంతరం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ



దమ్మపేట ప్రాంతానికి, తనకు అవినాభావ సంబంధం ఉందని ఆ ఉద్దేశ్యంతోనే దమ్మపేటలో అత్యంత అధునాతనమైన కళాశాలను నిర్మించి విద్యార్థినీ, విద్యార్థులకు కలిగే అసౌకర్యాన్ని తొలగిస్తానని ఇది ఎన్నికల వాగ్దానం కాదని తన స్వంత ఖర్చుతో ఈ కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ సమావేశలో బీఆర్‌యస్ పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ ఉప్పల వెంకటరమణ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న నర్సరీలకు ఉచిత విద్యుత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పామాయిల్ టన్నుకు రూ.16 వేల చొప్పున రాష్ట్ర ప్రభుత్వమే భరించే విధంగా పామాయిల్ రైతులకు ప్రయోజనం చేకూరే విదంగా వచ్చే బీఆర్‌యస్ ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతం పై కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారని కెసిఆర్‌తో పాటు కెటిఆర్ సైతం ఈ ప్రాంతంలో పర్యటించారని ఈ నెల 26న మంత్రి హరీష్‌రావు పర్యటన చంద్రుగొండలో ఉంటుందని ఈ ముగ్గురికీ ఈ ప్రాంతం పచ్చదనం నచ్చిందని పచ్చగా ఉన్న ప్రాంతంపై చిచ్చులు పెట్టేటటువంటి నాయకులు మాటలు నమ్మవద్దని అభివృద్ధికి అండగా నిలిచిన మెచ్చాను అత్యధిక ఓట్లు మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు కమిటీ అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు, జడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు, బిఆర్‌యస్ మండలాధ్యక్షుడు దొడ్డాకుల రాజేశ్వరరావు, బిఆర్‌యస్ అశ్వారావుపేట నియోజకవర్గ సమన్వయకర్త దారా యుగంధర్, సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వర్లు, పైడి సాయి, పర్వతనేని రామకృష్ణ, దొడ్డారమేష్, తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) విస్తృత ప్రచారం

నవతెలంగాణ-అశ్వారావుపేట

ఎన్నికల ప్రచార గడువు దగ్గర పడుతుండటంతో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, అశ్వారావుపేట నియోజక వర్గం ఎన్నికల ఇంచార్జి కొక్కెరపాటి పుల్లయ్య నేతృత్వం ప్రచారం ముమ్మరం చేసారు. నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేటలో ఈ నెల 25, 37 తేదీల్లో జరిగే అభ్యర్థి ప్రచారం, బైక్ ర్యాలీలకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం మండలంలోని అచ్యుతాపురంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, పేరాయిగూడెంలో జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి చిరంజీవి, వినాయకపురంలో మండల కమిటీ సభ్యులు సోడెం ప్రసాద్‌లు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఐద్వా నాయకురాలు తగరం నిర్మల, ముళ్ళ గిరి గంగరాజు, మడిపల్లి వెంకటేశ్వరరావు, నారం అప్పారావు, తగరం జగన్నాధం తదితరులు ఉన్నారు.

కార్మికులను ఓటు అడిగే హక్కు సీపీఐ(ఎం)కే ఉంది

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం కార్మికులను ఓటు అడిగే హక్కు కేవలం సీపీఐ(ఎం)కి మాత్రమే ఉందని, కార్మికుల హక్కుల కోసం పోరాడే ఎర్రజెండా పార్టీని అసెంబ్లీ ఎన్నికలలో గెలిపించి కార్మికుల ఐక్యతను చాటాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం సీఐటీయూ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆస్పటల్ శానిటైజర్ కార్మికుల విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశం అదే విధంగా ఇండస్ట్రియల్ ఏరియా కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ ఇండస్ట్రియల్ ఏరియాలో సొంత స్థలం లేక ఎంతోమంది కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, భవిష్యత్తులో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శాశ్వత స్థలం కోసం పోరాట కమిటీని ఏర్పాటు చేసి పోరాటాని ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పనిచేసే కార్మికుల ఉద్యోగ భద్రత కోసం కేవలం పార్టీ మాత్రమే పోరాడుతుందని గుర్తు చేశారు. కార్మిక



చట్టాలను తుంగలో తొక్కేందుకు నరేంద్ర మోడీ తీసుకొస్తున్న కార్మిక కోడ్‌లను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలో పరోక్షంగా మద్దతు తెలుపుతున్నాయని ఆరోపించారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల పక్షాన పోరాడే ఎర్రజెండాలను అసెంబ్లీకి పంపించాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని అన్నారు. భద్రాచలం పట్టణ వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల సమస్యలపై పార్టీ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహించిన సంగతి కార్మికులు మర్చిపోవద్దని కోరారు. ఈ జనరల్ బాడీ సమావేశాలకు సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి అధ్యక్షత వహించగా కోకన్వీనర్ మర్లపాటి రేనుక, కోర్ కమిటీ సభ్యులు సంతోష్ కుమార్, జి.లక్ష్మణ్, నాగరాజుతో పాటు సతీష్ బాబు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

ఈఎండీలు భారీగా పెంచిన సింగరేణి యాజమాన్యం

- ఉపాధికోల్పోతున్న కార్మికులు
- సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డిమాండ్

నవతెలంగాణ-కొత్తగూడెం

సింగరేణి యాజమాన్యం సివిల్ మాన్యువల్ 2023 పేరుతో కాంట్రాక్టర్లపై భారాలు మోపింది. దీనితో సింగరేణి వ్యాపితంగా కాంట్రాక్టర్లు టెండర్లలో పాల్గొనకుండ నిరసన తెలుపుతున్నారు. ఫలితంగా సింగరేణి సివిల్ టెండర్లన్ని కూడా నిలిచిపోయాయి. కారణంగా పనులు లేక కాంట్రాక్టు కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తక్షణం సింగరేణి యాజమాన్యం చోరవచేసి కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరించి పనులు ప్రారంబించాలని, కార్మికుల ఉపాదిని కాపాడాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దూలం శ్రీనివాస్ బి.మధులు సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. సివిల్ మాన్యువల్ 2023లో ఇఎండీలను, ఫైన్లను బారీగా పెంచారు. టెండర్ పొందిన కాంట్రాక్టర్ ఇఎండి పేరుతో క్లాస్-1కు



గతంలో రూ.2 లక్షలు ఉంటే ఇప్పుడు దానిని ఒక్కసారిగా రూ.10 లక్షలకు, క్లాస్-2 కు రూ.1,50,000 నుండి రూ.5 లక్షలకు, క్లాస్-3కి ఒక లక్ష నుండి రూ.3 లక్షలకు క్లాస్-4కు రూ.25,000 నుండి రూ.1,50,000 వరకు అమాంతంగా పెంచారు. ఇఎండిల పేరుతో రూ.10 లక్షలు చెల్లిస్తే అటెండర్‌లో వచ్చే లాభం కంటే ఆ రూ.10 లక్షలకు కట్టే వడ్డీ ఎక్కువ అవుతుందని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆన్లైన్ టెండర్లు పెట్టడం వల్ల చిన్న చిన్న కాంట్రాక్టర్లు కోలుకోలేని విధంగా దెబ్బ తిన్నారు. ఇప్పుడు ఇఎండిలను, ఫైన్లు పెంచి మరోసారి వారిని కోలుకో లేకుండా యాజమాన్యం చేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు. దీనిపై అనేక సార్లు కాంట్రాక్టర్లు సింగరేణి అధికారులతో చర్చలు జరిపినా నేటికి సమస్య పరిష్కారం కాలేదని, కాంట్రాక్టర్లు టెండర్లలో పాల్గొనక పోవడంతో టెండర్లు నిలిచి పోయాయని, ఈ తతంగంలో టెండర్లు నిలిచిపోవడం వలన కాంట్రాక్టు కార్మికుల ఉపాధి పోయి ఏంచేయాలో తెలియక దిక్కుతోచని పరిస్థితిలో కాంట్రాక్టు కార్మికులు ఉన్నారని తెలిపారు.

మందమర్రి, శ్రీరాంపూర్ డివిజన్‌లో ఇప్పటికే 15 రోజుల నుండి సివిల్ టెండర్లు నిలిచిపోయాయని, దాంతో కార్మికులు లేక ఎక్కడి పనులు అక్కడ ఆగిపోయినట్టు తెలిపారు. ప్రత్యామ్నాయంగా వేరే సెక్షన్ల నుండి కార్మికులను తీసుకువచ్చి పనులు చేపియ్యడం, అడ్డమీద కూలీలను తీసుకోని వచ్చి పనిచేయించడం జరుగుతుంది. దానివల్ల ఆ కార్మికుల మీద అదనపు భారం పడుతుంది. అడ్డమీద కూలీలకు శిక్షణ లేకపోవడంతో వారి ప్రాణాలకు రక్షణ లేక ఇబ్బందులు పడుతున్నారు. సింగరేణి యాజమాన్యం సానుకూలంగా స్పందించి కాంట్రాక్టర్లతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించి ఉపాధి ఆగకుండా కార్మికులకు న్యాయం చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తున్నదని తెలిపారు.

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో కొత్తగూడెం విద్యార్థులకు పతకాలు

నవతెలంగాణ-కొత్తగూడెం



రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ బాచుపల్లిలో రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో కొత్తగూడెం విద్యార్థులు ప్రతిభ చాటారు. కొత్తగూడెం నవభారత్ పబ్లిక్ స్కూల్‌కి చెందిన విద్యార్థి కొట్టే సాయి శ్రీ వాత్సవ్ అండర్-17 బ్రేత్ స్ట్రోక్ విభాగంలో కాంస్య పతకం, సెయింట్ జోసెఫ్ స్కూల్‌కి చెందిన చత్రపతి అండర్-14 ఫ్రీ స్టయిల్ విభాగంలో పతకం సాధించారు. విజయం సాధించిన క్రీడాకారులకు నిర్వాహకులు మెడల్స్ అందించారు. కొత్తగూడెంకి చెందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో పథకాలు సాధించడం పట్ల పలువురు క్రీడా అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. కొట్టే సాయి శ్రీ వాత్సవ్‌ను నవభారత్ స్కూల్ ప్రిన్సిపల్ ఎంవి.శ్రీనివాస రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. కొత్తగూడెం సిఆర్‌క్లబ్ స్విమ్మింగ్ పూల్ కోచ్‌లు సామ్యూల్, రాంబాబు, సంధ్య, హనుమంత రాజు, సామంత్‌లు అభినందించారు.

నిన్న బీఆర్ఎస్... నేడు కాంగ్రెస్

అన్నపురెడ్డిపల్లి : రాజకీయం రోజు రోజుకు మండలాల్లో వేడెక్కితోంది. రంగులు మార్చే నాయుకులు ఓటర్లు నాడి కొట్టుకోవడంలో విఫలమై పోతున్నారు. నూతన మండలంలో కొందరు నాయుకులు అధిష్టానం దగ్గర మార్కులు కోసం ఓటర్లను తీవ్ర ఒత్తిడి చేస్తూ పార్టీ కండువాలు కప్పుతున్నారు. మండలంలో ప్రతి గ్రామంలో గంటల వ్యవధిలో రాత్రి ఒక కండువా వేసుకుంటే తెల్లారే మరో కండువాతో ప్రచారంలో పాల్గొంటూ కనిపిస్తూ అందరని అచ్చర్యనికి గురిచేస్తున్నారు. మండల పరిధిలోని రాజపురం గ్రామంలో కొందరు ఒక పార్టీ కండువా వేసుకొని మరుసటి రోజు వేరే పార్టీ అభ్యర్థి ప్రచారంలో పాల్గొంటూ ఉండటంతో చోట లీడర్లు పార్టీ క్యాడర్ నీ ఎలా కాపాడుకోవాలో తెలియక సతమతం అవుతున్నారు. కొందరు ఓటర్లు అయితే బహిరంగంగానే కూలికి పోయినాము ఎవరు డబ్బులు ఇస్తే వారి ప్రచారంలో పాల్గొంటాము అని బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు. నాయుకులుకే ఒక పార్టీలో స్థిమితం లేదని ఓటర్‌కి మాకు ఎందుకు భయం అంటూ బహిరంగంగానే జంపింగ్ చేస్తూ నాయుకులుకు తల పట్టుకునే విధంగా చేస్తున్నారు.

సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం



సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మసీదు ఏరియా, సినిమా హాల్ బజార్, బీసీ కాలనీ, విజయలక్ష్మి టైల్స్ ఏరియాలో ఇల్లందు నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేస్తున్న దుగ్గి కృష్ణను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...నిత్యం ప్రజా సమస్యల పై పోరాడే దుగ్గి కృష్ణ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, సీనియర్ నాయకులు వెంకన్న, సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, యాకూబ్, రామన్న, రైతు సంఘం మండల కార్యదర్శి మక్కెన తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో ప్రజల తరపున గళం విప్పే అవకాశం కల్పించాలి

గార్ల : దుగ్గి కృష్ణను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీలో ప్రజల తరపున గళం ఇప్పించేందుకు అవకాశం కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు కందునూరి కవితా, మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్‌లు కోరారు. కృష్ణ గెలుపును కోరుతూ పార్టీ అధ్వర్యంలో శుక్రవారం గార్ల, ముల్కనూరు, ముత్తితండా, రాంపురం, నగరం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దుగ్గి కృష్ణను అఖండమైన మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య హరినాయక్, నాయకులు వి.వెంకటేశ్వర్లు, ఇమ్మడి గోవింద్, జక్క సత్యం, ఆర్.శ్రీను, జి.వీరభద్రం, వెంకటరెడ్డి, శంకర్ తదితరులు ఉన్నారు.

ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్



ఇల్లందు : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా శుక్రవారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా ఇల్లందులో పర్యటించారు. జేకే కాలనీలోని సింగరేణి హైస్కూల్‌లో ఇల్లందు నియోజకవర్గ ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. సక్రమంగా ఉండడంతో సంతృప్తి చెందారు.

డబ్బును నమ్ముకున్న వాళ్ళని ఓడించండి..

ప్రజలను నమ్ముకున్న వాళ్ళని గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్
- ప్రభుత్వాన్ని నిలదీసే పాలడుగు భాస్కర్ గెలుపుకు కృషి
- కేసీఆర్ బినామీ భట్టి విక్రమార్క : పొన్నం
- ప్రజల అండ ఎర్రజెండా : ఎం. సాయిబాబు









నవతెలంగాణ-ముదిగొండ

ఎన్నికల్లో డబ్బు నమ్ముకుని ప్రజల వద్దకు వస్తున్న దోపిడి దారులను ఓడించి ప్రజలను నమ్ముకున్న వారిని ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పోతినేని సుదర్శన్ ప్రజలకు పిలుపునిచ్చారు. మధిర నియోజకవర్గ సిపిఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ ఎన్నికల్లో గెలుపును కాంక్షిస్తూ ముదిగొండలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం అధ్యక్షతన శుక్రవారం రాత్రి ఎన్నికల బహిరంగ సభ జరిగింది. ఈసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోనే 19 అసెంబ్లీ స్థానాల్లో సిపిఐ(ఎం) పోటీ చేస్తుందని ఆయన చెప్పారు మధిరలో ఐదుసార్లు సిపిఐ(ఎం) ఎమ్మెల్యేలు బోడేపూడి వెంకటేశ్వరరావు, కట్టా వెంకట నరసయ్య, పాలేరు ఎమ్మెల్యే బాజి హనుమంతు గెలిచి మధిర,ముదిగొండ, ప్రాంత ప్రజలు,రైతులకు సాగు,తాగునీరు అందించిన ఘనత ఎర్రజెండాదేనన్నారు. లిఫ్టులు,చెక్ డ్యామ్ లు,రహదారులు,ఇండ్లు నిర్మించి అనేక విజయాలు సాధించి ప్రజా సౌకర్యాలను మెరుగుపరచారన్నారు. ఈప్రాంతంలో మోసపూరిత మాటలు చెప్పి ప్రజలను మోసం చేసే దోపిడీదారుల నుండి రక్షించి ప్రజలకు అండగా నిలిచారన్నారు. అప్పటితోనే మధిర అభివృద్ధి ఆగిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మూడు పర్యాలు గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క అభివృద్ధి ఏం చేశారని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఖమ్మం జిల్లా ప్రజలలు,రైతులకు నీటి సమస్యను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి మందితో పాదయాత్ర నిర్వహించి గోదావరి ఆనకట్టపై దుమ్ముగూడెం ప్రాజెక్టు నిర్మిస్తే ఈప్రాంతం పచ్చని పైరులతో కళకళలాడుతుందని ఆనాడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రభుత్వ పాలకులు ఏమాత్రం పట్టించుకోలేదన్నారు.అధికార బారాస ప్రభుత్వ అభ్యర్థి లింగాల కమల్ రాజు అవకాశవాదంతో పని చేస్తున్నారన్నారు.ప్రజా ఉద్యమాల ద్వారా ప్రభుత్వాన్ని మెడల వంచి పని చేయించే వ్యక్తి పాలడుగు భాస్కర్ గుర్తు సుత్తి కొడవలి నక్షత్రంపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని పోతినేని కోరారు.

సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్న వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మధిర నియోజకవర్గం అధికార బారాస,కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను ఓడించాలన్నారు. కార్మిక, కర్షక రైతాంగ,కూలీల సమస్యలపై ఉద్యమించే పాలడుగు భాస్కర్‌ను గెలిపించాలన్నారు కేసీఆర్ కి బినామీ మల్లు భట్టి విక్రమార్కని లింగాల కమల్ రాజు ఎర్రజెండాకు ద్రోహం చేసిన వ్యక్తిని ఆయన చెప్పారు.మధిర ఎర్రనిజెండాకు నిలయమని, భూపోరాట అమరవీరుల స్తూపం సాక్షిగా ఎర్రజెండా ముద్దుబిడ్డలు బహిరంగ సభకు భారీగా స్వచ్ఛందంగా హాజరు కావడం హర్షనీయమన్నారు.

సిఐటియు జాతీయ కోశాధికారి మందడపు సాయిబాబు మాట్లాడుతూ కార్మిక ఉద్యమ నాయకులు పాలడుగు భాస్కర్ ను ఎమ్మెల్యేగా గెలిపించాల్సిన బాధ్యత ఎంతో ఉందన్నారు. ఈప్రాంత ప్రజలు,యువతి యువకులు చైతన్యవంతమైన వారన్నారు. వివేకంతో ఆలోచించి ఓటును నోటుకు కాకుండా ప్రజా పోరాటానికి వేయాలన్నారు.

సిపిఐ(ఎం) మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ మల్లు భట్టి విక్రమార్క, లింగాల కమల్ రాజు ప్రజా ద్రోహులని వారిని చిత్తుగా ఓడించి ప్రజా సమస్యలపై పోరాడే తనను గెలిపిస్తే ప్రజలకు అండదండగా ఉంటానన్నారు. బోడేపూడి, కట్ట వెంకటనరసయ్య,బాజి హను మంతు వారసుడిగా,వారి స్ఫూర్తితో ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ఉద్యమిస్తానన్నారు. తొలిత ముదిగొండకు విచ్చేసిన త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కారుకు పార్టీ కార్యకర్తలు,నాయకులు ఎర్రజెండాలు పూలమాలతో ఘనంగా స్వాగతం పలికి సభ వేదిక వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ముదిగొండ ప్రధాన సెంటర్ నుండి బహిరంగ సభ స్థలానికి ద్విచక్ర వాహన ర్యాలీ భారీగా నిర్వహించారు ప్రజలు పార్టీ కార్యకర్తలు మహిళలు,యువతీ,యువకులు,రైతులు కార్మికకర్షకులు అధికసంఖ్యలో హాజరై ఎర్రజెండా చత్తాను చాటారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జె వెంకటేష్,జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్, బండి పద్మ, వైస్ఎంపీపీ మంకెన దామోదర్,మండల నాయకులు మందరపు వెంకన్న, పద్మ,పయ్యావుల ప్రభావతి, కోలేటి అరుణ,కోలేటి ఉపేందర్,టీఎస్ కళ్యాణ్ వేల్పుల భద్రయ్య,ఇరుకు నాగేశ్వరరావు,బట్టు రాజు, మెట్టెల సతీష్,కట్టకూరి ఉపేందర్ పయ్యావుల పుల్లయ్య, పంద్రకొల రాంబాబు యండ్రపల్లి రవికుమార్, మరికంటి వెంకన్న, కందిమల్ల తిరుపతి,సామినేని రామయ్య,మంకెన శేఖర్,రాయల ఆనందరావు, భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరు

- పార్టీ పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-పినపాక

పినపాక గడ్డపై కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పినపాక మండలంలో మండల అధ్యక్షులు గొడిశాల రామనాధం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో మొదటిగా సీతారాంపురం గ్రామంలో బొడ్రాయికి పూజలు చేసి ర్యాలీ, ప్రచారం ప్రారంభించారు. సీతారాంపురం, పొట్లపల్లి గడ్డంపల్లి, ఐలాపురం, మల్లారం పాండురంగాపురం, అమరారం, దుగినేపల్లి, జానంపేట, ఈ బయ్యారంతోపాటు 20 గ్రామ పంచాయతీలలో లలో విస్తృత ప్రచారం నిర్వహించారు. పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పాయానికి మండల కాంగ్రెస్ శ్రేణులు 1000 బైక్ లతో ఘనస్వాగతం పలికి రోడ్ షోని కొనసాగించారు. ర్యాలీలో 3000 మంది కాంగ్రెస్ అభిమానులు పాల్గొనడంతో పినపాక లో హస్తం గెలుపును ఆపడం ఎవరి సాధ్యం కాదని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. టిడిపి, సీపీఐ, టీజేఎస్ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు తన రోడ్ షోని అభిమానులు, కార్యకర్తల సందడితో నినాదాలతో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కొనసాగించారు. ప్రతి గ్రామంలో గ్రామ దేవతల వద్ద పూజలు ఆచరించి కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 6 గ్యారంటీలను వివరిస్తూ ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఉపయోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యులు చందా సంతోష్, నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, పాకాలపాటి పెద్దబ్బాయి, వైయస్సార్ టిపి జిల్లా అధ్యక్షుడు బుర్ర సోమేశ్వర్ గౌడ్, నియోజకవర్గ నాయకురాలు పోలేబోయిన శ్రీవాణి, ఉడుముల లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి, బులిరెడ్డి పాల్గొన్నారు.

వనమాకు టీఆర్ఎస్ డెమొక్రటిక్ పార్టీ మద్దతు

నవతెలంగాణ-పాల్వంచ

భారత రాష్ట్ర సమితి తెలంగాణ రాష్ట్రంలో పోటీ చేస్తున్న 119 నియోజకవర్గాలలో టీఆర్ఎస్ (డిసి) పార్టీ మద్దతు పలికింది. అందులో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుని కలిసి టీఆర్ఎస్ డెమోక్రటిక్ పార్టీ సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందని పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటుకల మాధవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాగం కుసుమ, జిల్లా కన్వీనర్ మాలోతు సువర్ణ, అధికార ప్రతినిధి శంకర్, మైనార్టీ స్టేట్ కన్వీనర్ మహమ్మద్ సలీం ఖురేషి, జిల్లా కన్వీనర్ మాలోతు సువర్ణ, జిల్లా ఉపాధ్యక్షురాలు మల్లు స్వరూప, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడారి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



రేగా గెలుపు అభివృద్ధికి మలుపు

నవతెలంగాణ-మణుగూరు

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు గెలుపు పినపాక నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద మలుపు అని పీఏసీఎస్ చైర్మెన్ కుర్రి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం అన్నారం గ్రామంలో ఈ నెల 30వ తారీఖున జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో రేగాకు కారు గుర్తుపై ఓటు వేయాలని గడపగడపకు ప్రచారం నిర్వహించారు. 112 బూతు ఇన్‌చార్జి షేక్ ఉర్దండు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కీసర శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు వెంకట లక్ష్మణ్, గంట వెంకటేశ్వర్లు, అన్నారం గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.



పాయంను ఆశీర్వదించండి

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మారం

నవతెలంగాణ-బూర్గంపాడు

కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లను గెలిపించి ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం బూర్గంపాడు మండలంలోని సారపాక గ్రామంలో ఇంటింటికి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీలపై ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మారం మాట్లాడుతూ పాయంను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని ఆయన అన్నారు. సిపిఐ, తెలుగు దేశం పార్టీ, జన సమితి, మిత్రపక్షాలు బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పాయంకు 30వ తేదీలో జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, సిపిఐ, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన జిల్లా అధికారి

నవతెలంగాణ-టేకులపల్లి



టేకులపల్లి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి ఉన్నతి కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి, సీఎంఓ సైదులు అన్నారు. మండలాల్లోని పలు పాఠశాలలను శుక్రవారం వారు సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన అనంతరం మాట్లాడారు. పిల్లల ప్రగతి వివరాలను యాప్లో నమోదు చేయాలని సూచించారు. ఉపాధ్యాయులకు ఇచ్చిన ట్యాబ్‌ల ద్వారా ఫేషియల్ అటెండెన్స్ తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు శాతం నూరు శాతం హాజరయ్యేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు, కాంప్లెక్స్ హెచ్ఎంతో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

రామచందర్ యాదవ్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-బూర్గంపాడు

ఆంధ్రప్రదేశ్‌కి చెందిన భారత చైతన్య యోజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడేపూడి రామచందర్ యాదవ్‌కు శుక్రవారం బూర్గంపాడు మండల కేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ యాదవ్ సంఘాల తరపున ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డేగల రాజు యాదవ్, బాసిబోయిన గంగరాజు యాదవ్, గల్లా మోహన్ రావు యాదవ్, డేగల ధర్మయ్య యాదవ్ కందుల రాము యాదవ్, శ్రీను యాదవ్, మహేష్ యాదవ్, చేతుల శ్రీనివాస్ యాదవ్, బోరం శ్రీను యాదవ్, గొల్ల శ్రీను, కృష్ణ, రవి, ఆర్కే యాదవ్, నాని యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీగా భద్రాచలం

అభివృద్ధిపై చెరగని ముద్ర వేసిన ప్రభావతి

చారిటబుల్ ట్రస్ట్ పేరుతోను

అనేక రకాల సేవలు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

పాత భద్రాచలం మండలం పరిధిలో 2001 జులై నెలలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో సీపీఐ(ఎం) నుంచి జెడ్పిటిసిగా గెలుపొందిన గేదెల ప్రభావతి మండల అభివృద్ధిపై తన చెరగని ముద్రను వేశారని చెప్పవచ్చు. మారుమూల ఏజెన్సీ గ్రామాలకు కనీస మౌలిక సదుపాయాలు కూడా లేని రోజులలో తన నిధులతో రహదారులను విద్యుత్ సౌకర్యాలతో పాటు మంచినీటి సౌకర్యాన్ని సైతం కల్పించడంలో ప్రత్యేకంగా కృషి చేశారు. తన ఐదేళ్ల పదవీకాలంలో నాలుగు కోట్ల 27 లక్షల రూపాయల అభివృద్ధి పనులను చేపట్టారు అంటే ఈ ప్రాంత ప్రజా ప్రతినిధిగా తన ప్రతిభను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని తెలుస్తుంది.

మంచినీటి సమస్య పరిష్కారానికి మండల వ్యాప్తంగా 49 బోరింగులు మండలంతో పాటు భద్రాచలం పట్టణంలో వివిధ కాలనీలో 18 మంచినీటి గోదావరి పంపులు వేయించటమే కాక రాంగోపాల్ పురం వాటర్ ట్యాంక్ నుండి రూ.2 లక్షల ఖర్చు చేసి బసవ వాగు మంచినీటి పైపులైను పొడిగించడం తద్వారా బసవాగు నీరు అందిలాగా కృషి చేశారు. అదేవిధంగా మండలంలో గోకుపాక వద్ద నిర్మించిన ఫ్లోరైడ్ రహిత మంచినీటి పథకం ద్వారా గ్రామాలలో ట్యాంకుల నుండి మంచినీటి సరఫరాకు డిస్ట్రిబ్యూషన్ లైన్ ను ఏర్పాటు చేశారు. సాగు నీటిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి ఐదేళ్ల కాలంలో సుమారు రూ.26 లక్షలతో ఐదు చెరువులను నిర్మించారు. గోగుపాక లిఫ్ట్ ఇరిగేషన్‌ను ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తే ఆ ప్రాంత ప్రజల అభ్యర్థన మేరకు సుమారు రూ.5 లక్షలతో కొత్త మోటార్లను ఏర్పాటు చేసి సాగునీటి సమస్యను తీర్చారు.

విద్య రంగంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి కొన్ని పాఠశాలలకు అదనపు గదుల నిర్మాణాలతో పాటు భద్రాచలం పట్టణంలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయించటంతో పాటు మండలంలో మండల పరిషత్ పాఠశాలలకు అదనపు గదులను నిర్మించారు. నెల్లిపాక, లక్ష్మీపురం, గన్నేరు కొయ్యపాడు ఆరోగ్య కేంద్రాల సమస్యలను పరిష్కరించడానికి





కృషియటమే, కాక మండలంలోని అన్ని పీహెచ్సీ సెంటర్లకు వైద్యులను నియమించి మెరుగైన వైద్యంను అందించారు. పేదవాడి సొంత ఇంటి కల కోసం ఐఏవై పథకం కింద పట్టణం, మండలంలో కలిపి సుమారు 150 నూతన గృహాలను పేదలకు నిర్మించారు. మండలంలోని ఏజెన్సీ మారుమూల గ్రామాలకు రోడ్లను ఏర్పాటు చేయడమే కాక పాలమడుగు బ్రిడ్జి నిర్మాణం పోరాటాల ద్వారా సాధించారు. సుమారు రూ.1.50 కోట్లతో మారుమూల గ్రామాల్లో రహదారులకే కేటాయించారు. ఎక్కడ అవినీతి స్వార్థం అనే పదాలకు చోటు ఇవ్వకుండా మండల సమగ్రభివృద్ధికి పెద్దపీట వేశారు. మండల సమస్యలపై అనేకమార్లు జెడ్పీ మీటింగ్ లో అధికారులను నిలదీయడమే కాక ఈ ప్రాంత వానిని వినిపించగలరు. ఎమ్మెల్యేగా ఉన్న సున్నం రాజయ్య ఎంపీగా ఉన్న మీడియం బాబురావుల సహకారంతో భద్రాచలం మండల సమగ్రవృద్ధిపై ప్రభావతి చరగని ముద్ర వేశారు.

ప్రభావతి శంకరరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు

జెడ్పిటిసిగా పదవీకాలం ముగిశాక తన భర్త జిఎస్ శంకర్రావు నడుస్తున్న బాటలో పయనిస్తూ ప్రభావతి శంకరరావు చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి అనేక రకాల సేవ కార్యక్రమాలను కొనసాగించారు. ప్రధానంగా వరదల సమయంలో భద్రాచలం పట్టణంతో పాటు ముప్పు ప్రాంతాలలో ప్రజలకు నిత్యావసర వస్తువులతో పాటు అన్నం మజ్జిగ మంచినీళ్ల ప్యాకెట్లను అందించారు. విద్యపై తనకు ఉన్న ప్రత్యేక మమకారంతో పేద విద్యార్థులకు విద్యను అభ్యసించే అవకాశాన్ని కల్పించారు. ప్రభావతి శంకర రావుల కుమార్తె, కుమారుడు అయిన వివరణ, క్రాంతి కుమార్ లు స్వతహాగా వైద్యుల అవ్వడం చేత అవకాశాన్ని కూడా ఏజెన్సీ ప్రాంతంలో ఉపయోగిస్తూ నియోజవర్గంలో అనేక గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని లంక గ్రామాలకు వరదలు వచ్చిన సందర్భంలో సుమారు 5 లక్షల రూపాయల విలువచేసే సామగ్రిని ప్రభాశంకర్ చారిటబుల్ ట్రస్ట్ నుండి ఆ ప్రాంత ప్రజలకు అందించారు. మార్క్సిస్టు పార్టీ నేర్పిన పాఠాలను అధ్యయనం చేసి బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతం కోసం భర్త జీఎస్ శంకర్రావు నడుస్తున్న బాటలో పయనిస్తున్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో గతంలో ప్రభావతిలాగా పని చేసిన ఎంతోమంది మార్క్సిస్టు పార్టీ నిస్వార్థ ప్రజా ప్రతినిధులను వారు చేసిన అభివద్ధిని ఈ ప్రాంత ప్రజలు గుర్తు చేసుకుంటూ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్యకు ఓటు వేయాలని ప్రభావతి శంకరరావు లు నియోజకవర్గ ప్రజలను కోరుతున్నారు.

డబ్బు సంచులతో వస్తున్న

అధికార పార్టీ నేతలకు బుద్ధి చెప్పండి

- ఓటమి భయంతోనే కాంగ్రెస్‌పై దుష్ప్రచారం

- కోరం కనకయ్య

నవతెలంగాణ-ఇల్లందు



ఎన్నికలు దగ్గర పడుతుండడం, కాంగ్రెస్ గాలి ఇస్తోందని, ఇంటిలిజెన్స్ రిపోర్టులో ఓడిపోతామని భయం పట్టుకోవడం వల్లడబ్బు సంచులతో గ్రామాల్లోకి వస్తున్న అధికార పార్టీ నేతలకు బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య అన్నారు. మండలంలోని బొజ్జాయిగూడెం, సుదిమళ్ళ, పూబెల్లి, మొండితోగు, తిలక్ నగర్, విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్, మిట్టపల్లి, మామిడి గుండాల, లచ్చగూడెం, రేపల్లెవాడ, చల్ల సముద్రం, ధనియాల పాడు, సీఎస్పీ బస్తీ, ఇందిరా నగర్, బాలాజీ నగర్, సుభాష్ నగర్, రాఘబోయిన గూడెం, గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరం కనకయ్య కు పలు గ్రామాల్లో ప్రజలు ఘన స్వాగతం పలికారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ స్వంత మీడియా సంస్థలు, ఇంటిలిజెన్స్ విభాగం తో పాటు పలు ప్రైవేట్ సంస్థలు చేపట్టిన సర్వేల్లో ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టనుందని తేలడంతో జీర్ణించుకోలేని కేసీఆర్ తన స్వంత సోషల్ మీడియా సంస్థల ద్వారా చేస్తున్నటువంటి దుష్ప్రచారాల్ని తిప్పికొట్టాలన్నారు.

చమరగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని,కావున ఈనెల 30న జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓట్లను చేతి గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టీపీ నాయకురాలు బాణోత్ సుజాత, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, పీఏసీఎస్ ఛైర్మెన్ మెట్ల కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు, ప్రధాన కార్యదర్శి అరెం కిరణ్, సర్పంచులు చీమల వెంకటేశ్వర్లు, కల్తీ పద్మ, పూనెం కవిత, పాయం లలిత, పాయం స్వాతి, తాటి చుక్కమ్మ చాట్ల భాగ్యమ్మ, తిరుపతి, మాజీ సర్పంచ్ కున్సోత్ రాము, ఎంపీటీసీలు మండల రాము, పూనెం సురేందర్, పాయం కృష్ణప్రసాద్,ఉప సర్పంచ్ నేలవెళ్ళి నరసింహా రావు పాల్గొన్నారు.

ప్రియాంక గాంధీ రోడ్ షో ను విజయవంతం చేయండి

కాంగ్రెస్ లీగల్ సెల్ పిలుపు

ఖమ్మం లీగల్ : తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఖమ్మం పట్టణానికి విచ్చేస్తున్న అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ రోడ్ షో కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ జమ్ముల శరత్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాదులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాటంనేని రమేష్, రత్నాకర్, బత్తుల బసవపునయ్య, తవణం శేఖర్ రెడ్డి, ఆకుల శేఖర్ బాబు, ఉబ్బన రామకృష్ణ, తలారి మంగయ్య, ముల్లంగి విజయ భాస్కర్, కందుల ప్రసాద్, బానోత్ సైదేశ్వర రావు, పైడిపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సెక్టార్ ఆఫీసర్

నవతెలంగాణ-పినపాక

మండల పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను మండల ఎన్నికల సెక్టార్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు పరిశీలించారు. శుక్రవారం మండల పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి సంబంధిత సిబ్బందితో మాట్లాడారు. పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, తాగునీరు, టాయిలెట్స్, ఇతర వసతులను పరిశీలించారు. రేపటిలోగా అన్ని కేంద్రాలలో ఎన్నికల నియమావళి ప్రకారం ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. బీఎల్వోల ద్వారా ఇప్పటికే ఓటర్ స్లిప్పు అందజేసినట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు, బీఎల్వోలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలకు పాటుపడే దుగ్గి కృష్ణను గెలిపిద్దాం

సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై బటన్ నొక్కుదాం

ఇంటింటి ప్రచారం నిర్వహించిన సీపీఐ(ఎం)

నవతెలంగాణ-ఇల్లందు



అభివృద్ధి కోసం పోడు భూముల పట్టాలు, ఇల్లందు రెవెన్యూ డివిజన్, కోమరారం, బోడు, సుదిమళ్ళ కొత్త మండలాలు ఏర్పాటు, సీతారామ ప్రాజెక్టు సాగునీరు తదితర సమస్యల సాధనకై పాటుపడే దుగ్గి కృష్ణను గెలిపిద్దామని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై బటన్ నొక్కాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నబీ కోరారు. పార్టీ ఆధ్వర్యంలో ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి దుగ్గి కృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ పట్టణంలోని 14, 15, 16 బస్తీలు, ఆర్అండ్ఆర్ కాలనీలలో శుక్రవారం విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దుగ్గి కృష్ణ గెలిస్తే ప్యాసింజర్ రైలు సింగరేణి కొత్త బొగ్గు గనుల కోసం ఇల్లు లేని పేదలకు ప్రభుత్వ భూములను పంపిణీ చేసి ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని, ఇల్లందులో బీడీ పరిశ్రమ కోసం కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ నబి, సర్వాన్ కుమార్, తాళ్లూరి కృష్ణ, కూకట్ల శంకర్, మన్యం మోహన్ రావు, విజయ, మమత, తాండ్ర కాంతమ్మ, మొలుగు శ్రీనివాస్, అబ్బాస్, పుల్లూరి లక్ష్మీ, సంతోష, కోటమ్మ, వెంకన్న, వీరభద్రం, నీల రాణి, సరిత, కుమారి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

సమాన రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితికై బీఎస్పీ కృషి

పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రతాప్

నవతెలంగాణ-ఇల్లందు



రాబోయే కాలంలో బహుజన రాజ్యం కోసం కృషి చేస్తామని, సమసమాజ స్థాపన చేసి అందరికీ సమాన రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితిలో రావడానికి బహుజన్ సమాజ్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని బీఎస్పి ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బాధావత్ ప్రతాప్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా శుక్రవారం పట్టణంలో బాలాజీ నగర్, ఆజాద్ నగర్, సంజయ్ నగర్లో ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలుసుకునే ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా స్థానికులు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

బీజేపీ అత్యంత మోసకారి

- స్వాతంత్ర్యం వచ్చాక ఇంతటి నియంత పాలనను చూడలేదు..
- పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారు..
- పోషకాహార లోపంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు..
- కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులందర్నీ...మధిరలో సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్‌ను గెలిపించాలి..
- ముదిగొండ బహిరంగసభలో త్రిపుర మాజీ సీఎం మాణిక్ సర్కార్

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి/ ముదిగొండ:

ఆర్ఎస్ఎస్ నేతృత్వంలో బీజేపీ ఫాసిస్టు పాలన సాగిస్తుందని త్రిపుర మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక ఇంతటి మోసపూరిత పాలనను ఎప్పుడూ చూడలేదన్నారు. మధిర నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ ముదిగొండ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన సభలో మాణిక్ సర్కార్ మాట్లాడారు. తెలంగాణలోనే కాదు ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఈ ఎన్నికలు ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్నవని తెలిపారు. ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి...వాటికి పరిష్కారం చూపాలంటే కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను చట్టసభలకు పంపాలన్నారు. పొత్తుల విచ్ఛిన్నంతో రాష్ట్రంలో సీపీఐ(ఎం) ఒంటరిగా 19 నియోజకవర్గాల్లో పోటీ చేస్తుందన్నారు. మధిర నుంచి బరిలో ఉన్న పాలడుగు భాస్కర్ కార్మికుల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. పోరాడి సాధించుకున్న వ్యవసాయ, కార్మిక చట్టాలను బీజేపీ సర్కారు నిర్వీర్యం చేస్తోందన్నారు. బీజేపీ ప్రభుత్వ విధానాల ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు, నిరుద్యోగం పెరిగిందన్నారు. తెలంగాణలోనూ ఇదే పరిస్థితి ఉందన్నారు. దేశంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ ఇప్పటికీ 18 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని, తెలంగాణ సర్కారు రెండు లక్షల ఖాళీలను పెండింగ్‌లో పెట్టిందని ఇలా ఇరు ప్రభుత్వాలు నిరుద్యోగులతో చెలగాట మాడుతున్నాయన్నారు.

ముదిగొండ ఎరుపుమయం...

ముదిగొండలో మాణిక్‌సర్కార్‌కు ఘనస్వాగతం లభించింది. రోడ్‌షో, బైక్ ర్యాలీతో ఆయన్ను స్వాగతించారు. ముదిగొండ ప్రధాన సెంటర్ నుంచి సభా ప్రాంగణం వరకు మాణిక్ సర్కార్‌తో పాటు సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్, నాయకత్వం ఓపెన్‌టాప్ జీపు నుంచి ప్రజలకు అభివాదం చేశారు. ముదిగొండ ఎరుపుమయంగా మారింది. మండల కార్యదర్శి భట్టు పురుషోత్తం అధ్యక్షతన ముదిగొండలోని డాక్టర్ వంకాయల పాటి ప్రభాకర్ మైదానంలో నిర్వహించిన ఈ సభలో సీపీఐ(ఎం) జాతీయ నాయకులు ఎం.సాయిబాబు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు జె.వెంకటేశ్, పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు వాసిరెడ్డి వరప్రసాద్, బండి పద్మ, వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, మండల నాయకులు కళ్యాణ్, వేల్పుల భద్రయ్య మందడపు వెంకన్న, పాల్గొన్నారు.

ప్రజా సేవకుడు తమ్మినేనిని గెలిపించండి

సీపీఐ(ఎం)పాలేరు ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



యాభై ఏళ్లుగా నిత్యం ప్రజల్లో ఉంటూ ఎత్తిన జెండాను దించకుండా, పార్టీ మారకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజాసేవకుడైన తమ్మినేనిని ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం పాలేరు ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. పాలేరు సిపిఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని గూడూరు పాడు, పిట్టలవారి గూడెం, వాల్యా తండా, రేగుల తండా గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పాలేరులో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు బడా కాంట్రాక్టర్లని, ఒక గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి జంప్ అయిన చరిత్ర వారిదని, అటువంటి నాయకులను మళ్ళీ గెలిపిస్తే అధికారం ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీలోకి వెళతారని విమర్శించారు. దళితుల, గిరిజనుల, బీసీల, మైనార్టీల, అగ్ర వర్ణాల్లోని పేదల సమస్యలపై నిత్యం పోరాటాలు చేసే సిపిఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రంను గెలిపించాలని ప్రజలను కోరారు. ఖమ్మం జిల్లా సస్యశ్యామలం కోసం గోదావరి జలాలను పాలేరులో కలిపేందుకు 2003లో మహాప్రస్థానం పేరుతో పాదయాత్ర చేసిన చరిత్ర తమ్మినేనిదన్నారు. తమ్మినేని నిజాయితీని, ఎర్రజెండా చరిత్రను గుర్తుంచుకొని ఈవీయంలో ఐదవ నెంబర్‌లో ఉన్న సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం ఖమ్మంరూరల్ మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్, నాయకులు పుచ్చకాయల నాగేశ్వరరావు, తోట పెద్ద వెంకటరెడ్డి, జక్కంపూడి నాగేశ్వరరావు, మద్ది వెంకట రెడ్డి, భూక్య నాగేశ్వరరావు, వడ్లమూడి నాగేశ్వరరావు, అద్దంకి తిరుమలయ్య, పొన్నం వెంకటరమణ, పొన్నం మురళి పాల్గొన్నారు.



పాలడుగు భాస్కర్ సతీమణి ప్రచారం

నవతెలంగాణ-ముదిగొండ

మధిర నియోజకవర్గ సిపిఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ మండల పరిధిలోని పమ్మి, పెద్దమండవ, కమలాపురం, అయ్యగారిపల్లి, బాణాపురం గ్రామాలలో శుక్రవారం భాస్కర్ సతీమణి సునీత విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి కరపత్రాలు అందిస్తూ పాలడుగు భాస్కర్ గుర్తు సుత్తి కొడవలి నక్షత్రంపై ఓట్లు వేయాలని ఆమె ఓటర్లను కోరారు. వ్యవసాయ కూలీలు, రైతులు, కార్మికులు సమస్యలపై నిత్యం పోరాడే తన భర్తను గెలిపిస్తే ప్రజలకు అండగా పోరాటాలకు పాలడుగు గొడుగుగా నిలబడతారన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎర్రజెండే మార్గమన్నారు. తొలిత ఆయా గ్రామాల్లో సునీతకు ఎర్రజెండాలతో పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల నాయకులు టిఎస్ కళ్యాణ్, పంద్రకొల రాంబాబు, కందిమల్ల తిరుపతి, బాణాపురం గ్రామ ఉపసర్పంచ్ చింతకాయల రామారావు, మరికంటి వెంకన్న, కె.రామచంద్రం, కె.కుటుంబరావు, పమ్మి గ్రామసర్పంచ్ కొండమీది సువార్తరఘుపతి, వత్సవాయి సైదులు, మాదారపు శ్రీనివాసరావు, మాదారపు సత్యనారాయణ, యడ్లపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కష్టమే సీపీఐ(ఎం)ని గెలిపిస్తుంది

- అవినీతి అరాచక కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలను ఓడించండి
- పార్టీ కార్యకర్తలకు ఎన్నికల దిశా నిర్దేశం చేసిన పోతినేని

నతెలంగాణ-భద్రాచలంరూరల్



ఏ స్వార్థం లేకుండా ఎర్రజెండా అంటే ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమిస్తూ బూర్జువ రాజకీయ పార్టీల ప్రలోభాలకు లొంగకుండా సీపీఐ(ఎం) గెలుపు కోసం సైనికులల పనిచేస్తున్న పార్టీ కార్యకర్తల కష్టమే ఈ ఎన్నికల్లో కారం పుల్లయ్యను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని చందర్రావు భవన్లో జరిగిన పార్టీ పట్టణ సభ్యుల విస్తృస్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ లాగా డబ్బులు ఇచ్చి జెండాలు మోపించే పరిస్థితి సీపీఐ(ఎం)కి లేదని పార్టీ అంటే అంకితభావంతో పనిచేసే కార్యకర్తల బలం సీపీఐ(ఎం)కి ఉందని అన్నారు. ఐదు సంవత్సరాల పాటు భద్రాచలం నియోజక వర్గంలో పైసా అభివృద్ధి కూడా చేయని పోదెం వీరయ్య ఏ ముఖం పెట్టుకొని ఎన్నికల్లో ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. 2009 నుండి 2014 వరకు భద్రాచలంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పాపంతోనే భద్రాచలం నియోజవర్గాన్ని ముక్కలు చేసి ముంపు మండలాల పేరుతో నాలుగు మండలాలను ఆంధ్రాలో కలిపారని, అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కనీసం ఐదు పంచాయతీలు కూడా భద్రాచలానికి ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుండి రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ భద్రాచల నియోజకవర్గంలో ఎంపీగా రెండుసార్లు గెలిచినప్పటికీ ఎంపీ నిధుల నుండి భద్రాచలానికి ఒక పైసా కూడా కేటాయించలేదని ఆరోపించారు. కేసీఆర్ సాంప్రదాయాన్ని తుంగలో తొక్కి కళ్యాణానికి కూడా తలంబ్రాలు తీసుకురాని, బీఆర్ఎస్ పార్టీకి ఈ ప్రాంత ప్రజలు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. చుట్టూ అరాచక వాదులను, అనుచరులుగా పెట్టుకున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఒక అవకాశం ఇస్తే భద్రాచలం మొత్తం కబ్జా చేసి దోచుకుందామని చూస్తున్నారని ఆరోపించారు. కార్మిక, కర్షక బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడే సీపీఐ(ఎం)ని గెలిపించి ఈ ప్రాంత ప్రజల సమస్యలపై పోరాడే కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించగా రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, సీనియర్ నాయకులు జిఎస్ శంకర్రావు, జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, పారెల్లి సంతోష్ కుమార్, నాదెండ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, చుక్కా మాధవరావు, నాగరాజు, జ్యోతి, శ్రీను, లక్ష్మీకాంత్, తోపాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కమీషన్ తీసుకున్నట్లు నిరూపిస్తే పోటీ నుంచి తప్పుకుంటా

- కాంగ్రెస్ నాయకులకు బహిరంగ సవాల్
- పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

'నేను ప్రతి పనిలో లబ్దిదారుల నుంచి 30 శాతం కమీషన్ తీసుకున్నట్లు ఆరోపించారు. నాకు కమీషన్ ఎవరిచ్చారో చెప్పండి. కాంగ్రెస్ నాయకులకు కూడా ఎన్నో పనులు చేసిపెట్టా. నాకు కమీషన్ రూపంలో ఎవరైనా ఒక్క పైసా ఇచ్చినట్లు నిరూపిస్తే ఎన్నికల ప్రచారం వదిలిపెట్టి ఇంటికెళ్తా' అని పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి సవాలు విసిరారు. మండల పరిధిలోని రెడ్డిపల్లి, పల్లెగూడెం, పోలేపల్లి, గోళ్లపాడు గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడారు. పాలేరులో శాంతిభద్రతలు క్షీణించాయని, దళితులపై దాడులు పెరిగాయని, గ్రానైట్ పరిశ్రమల వాళ్లను డబ్బుల కోసం పీడిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పాలేరులో ఐదేళ్లుగా ప్రశాంత వాతావరణం ఉందని, కాంగ్రెస్ పార్టీ తరుపున



పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనే బందిపోటు 15 రోజుల నుంచి పాలేరులో తిరుగుతున్నాడని, అప్పటి నుంచి బహుశ శాంతిభద్రలు క్షీణించి ఉంటాయని విమర్శించారు. శ్రీనివాసరెడ్డి ఒక కాంట్రాక్టర్ అని, ఆయన 30 శాతం కమీషన్లు తీసుకొని సబ్ కాంట్రాక్టర్లకు పనులు అప్పగిస్తాడని, తనకు అలవాటుగా మారిన 30 శాతం కమీషన్ అనే పదాన్ని తనపై మోపుతున్నాడని ఆరోపించారు. ఏ రోజు ఏ పోలీసు అధికారికి కూడా పలానా వారిపై కేసు పెట్టమని చెప్పలేదని, కేసులతో ప్రజలు ఇబ్బందులు పడతారని కేసులు పెట్టవద్దని చెప్పే వారిలో తాను మొదటి వాడినన్నారు. రాజకీయాల్లో నీతి, పద్ధతి ఉండాలని, తాను అబద్దాలు చెప్పనని, తక్కువ మాట్లాడి ఎక్కువ పని చేస్తానన్నారు. రాజకీయ నాయకులు తాము గెలిస్తే ఏమీ చేస్తారో చెప్పాలి. గతంలో ఏం చేశారో చెప్పాలి తప్ప దుష్ప్రచారాలు చేయడం భావ్యం కాదన్నారు. పాలేరు నియోజకవర్గం మొత్తం తన ఇల్లేనని, తాను ఏ గ్రామానికైనా, ఏ ఇంటికైనా వెళ్తానని తనను ఎవరూ అడ్డుకోలేరన్నారు. ప్రజలకు మేలు చేసి వారెవరో, మాయ మాటలు చెప్పే, అబద్ధాలు చెప్పే దొంగేవరో ప్రజలకు తెలుసని వివరించారు. కార్యక్రమంలో ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, ఎంపీపీ బెల్లం ఉమా, జడ్పీటీసి యండపల్లి వరప్రసాద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, గోళ్లపాడు సర్పంచ్ కళ్లెం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ముచ్చటగా మూడో సారి సీఎం కేసీఆరే

• బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ



నవతెలంగాణ-కామేపల్లి

తెలంగాణ రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి సిఎం కేసీఆర్ అని, ఇల్లందు నియోజకవర్గ ప్రజలు మరోసారి ఆదరించి కారుగుర్తుపై ఓటు వేసి గెలిపించండి అభివృద్ధి చేస్తానని ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి భానోతు హరిప్రియ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొప్టెన్ బంజర, ముచ్చర్ల ,రుక్కితండ, పండితాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా హాజరై ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె కూడలలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రిగా గెలిస్తే ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తారని పేర్కొన్నారు. ఇల్లందు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించానని, ప్రజలు అభివృద్ధి చూసి ఓటు వేయాలని కోరారు. పండితాపురంలో మండల అధ్యక్షులుధనియాకుల హనుమంతరావు ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం పలికారు.బీఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు,ఎంపీపీ బానోతు సునీత, నాయకులు మల్లెంపాటి నరసింహారావు, సునీత సందర్,బోడేపుడి అనురాధ,అంతోటి అచ్చయ్య, సామ మోహన్‌రెడ్డి, మూడ్ కృష్ణప్రసాద్, కొమ్మినేని శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

కార్మిక, ప్రజావ్యతిరేక పార్టీలను ఓడించండి

నవతెలంగాణ-మణుగూరు

కార్మిక ప్రజా వ్యతిరేక ఫాసిస్ట్ విధానాలను అనుసరిస్తున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ఓడించాలని ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్ రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలలో, సింగరేణిలోని వివిధ విభాగాలలో గ్రూప్ మీటింగ్స్, కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించి, మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం ముందు తరాల కార్మిక వర్గం రక్త తర్పణతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు కోడ్స్‌గా విభజించి, కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి కంకణం కట్టుకుందన్నారు. కార్మిక చట్టాల సవరణ బిల్లుకు పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు కూడా మద్దతు పలికారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కూడా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ, ఈ దేశ సంపద మొత్తం కార్పొరేట్ సభ్యులకు దోచిపెడుతుందన్నారు.

కాకతీయ షుగర్ సిబ్బంది వైఖరి పై చెరుకు రైతుల ఆందోళన



నవతెలంగాణ-అశ్వారావుపేట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ప్రాంతంలోని చెరుకు సాగు చేసే రైతులు కాకతీయ షుగర్స్ స్థానిక సిబ్బంది పై శుక్రవారం నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల విభజన అనంతరం తమ చెరుకు పంటను మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీకి తరలించేవారు. గత నాలుగైదేళ్లుగా అశ్వారావుపేట ప్రాంత రైతులందరూ మధు కాన్ షుగర్స్‌తో ఒప్పందం చేసుకొని తమకు మద్దతు ధర లభిస్తుందని తమ పంటను రాజేశ్వర పురంలోని మధు కాన్ ఫ్యాక్టరీకి తరలిస్తున్నారు. కాగా ఇటీవల కాలంలో కల్లూరులోని కాకతీయ షుగర్ యాజమాన్యం అశ్వారావుపేట చెఱకు రైతులు వద్దకు వచ్చి పంటను తమ ఫ్యాక్టరీకి పంపించాలని కోరగా మద్దతు ధర ఇస్తున్న మధు కాన్ షుగర్స్ కే తమ పంటను అమ్ముతామని కాకతీయ షుగర్స్‌కి అమ్మేది లేదని తేల్చి చెప్పడంతో గతంలో కాకతీయ షుగర్స్ తరపున పనిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్ల సహాయంతో రైతులకు ఏమీ చెప్పకుండా రైతుల వద్ద నుండి అగ్రిమెంట్ పేపర్ల పై సంతకాలు తీసుకుని మధు కాన్ షుగర్స్‌కి వెళ్తున్న చెఱకు లారీలను నిర్బంధించి సదరు రైతులు మాకు గతంలోనే అగ్రిమెంట్ చేశారని నెపంతో లారీలను అక్రమంగా ఆపి డ్రైవర్లను భయభ్రాంతులకు గురిచేసి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. విషయం తెలుసుకున్న రైతులంతా సమావేశమై కాకతీయ షుగర్స్ యాజమాన్యం తీరుపై తీవ్రంగా మండి పడ్డారు.

చెరకు రైతుల సమావేశంలో సదరు రైతులు మాట్లాడుతూ గత 5-6 సంవత్సరాల నుండి మధుకాన్ చక్కెర కర్మాగారం వారితో రైతులకు సత్సంబంధాలు ఉన్నాయని, ఇతర ఫ్యాక్టరీలతో పోల్చుకుంటే ధర, ప్రోత్సాహకాలు బాగున్నాయని సుమారు ఒక ఎకరాకు 6 నుండి 8 వేలు రైతుకు లాభం చేకూరుతుందన్నారు. చెఱకు నాటి మధు కాన్ చక్కెర కర్మాగారం వారితో ఒప్పందం చేసుకొని ఉన్నామన్నారు. కాబట్టి రైతులు ఎవరూ కూడా గందరగోళ పరిస్థితులకు లోనుకాకుండా మనకు ధర, ప్రోత్సాహకాలు ఇస్తున్న మధు కాన్ కర్మాగారానికి చెరకు సరఫరా చేయాలని నిర్ణయించుకున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. సదరు సమావేశంలో ముళ్లపూడి శ్రీనివాస రావు, చిన్నంశెట్టి శ్రీను, చిన్నంశెట్టి రాంబాబు, మెట్ట తులసీరావు, కొత్త ప్రవీణ్, చిన్నంశెట్టి కామేష్, మూల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పాలడుగు 'భాస్కర్'ను ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం

• ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక హక్కులను కాపాడుకుందాం : సీఐటీయూ



నవతెలంగాణ-బోనకల్

30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ అభ్యర్థిగా కార్మిక ఉద్యమ నేత సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పోటీ చేస్తున్నారని, ఈ ఎన్నికలలో పాలడుగు భాస్కర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని సీఐటియు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉద్యమనేత పాలడుగు భాస్కర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులందరూ ఓట్లు వేసి మన కార్మిక వర్గ ప్రతినిధిని అసెంబ్లీకి పంపించుకుందామని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులపై నియంతృత్వ ధోరణితో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ దాని మిత్రులను ఓడించాలని సిఐటియు జాతీయ కోశాధికారి మందడపు సాయిబాబు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పిలుపునిచ్చారు.

సీఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కార్మిక వర్గం ఎందుకు గెలిపించాలి?

గ్రామాల్లో వెట్టి చేసే గ్రామపంచాయతీ కార్మికులను తట్టి లేపి సంఘటితం చేయటంలోనూ వారికి ఇస్తున్న ఐదారు వందల వేతనాలను 9,500 రూపాయలకు పెంచడంలోనూ, ఏ ఆధారం లేని పంచాయతీ సిబ్బంది పేర్లను ప్రభుత్వ రికార్డులలో నమోదు చేయడంలోనూ, నిరాధారణకు గురై వివక్షను ఎదుర్కొంటున్న అట్టడుగు స్థాయి గ్రామపంచాయతీ సిబ్బంది ఆత్మగౌరవం కాపాడటం, వారికి గుర్తింపు తేవడంలో పాలడుగు భాస్కర్ కీలక భూమిక పోషించారన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గా వారి కోసం ఆహోరాత్రులు ఉద్యమించారన్నారు. 2023 ఫిబ్రవరిలో మండుటెండలను సైతం లెక్కచేయకుండా 18 రోజులు 350 కిలోమీటర్ల పాదయాత్రను పాలడుగు భాస్కర్ చేశారన్నారు. ఈ సమయంలో కాళ్లకు బొబ్బలు వచ్చిన, తీవ్ర అనారోగ్యం పాలై అస్వస్థకు గురైన పట్టు వీడకుండా పోరాటాన్ని కొనసాగించారన్నారు. మున్సిపల్ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్‌గా మున్సిపల్ కార్మికుల వేతనాలను 3,900 నుంచి 16,500కు పెంచడంలో భాస్కర్ నాయకత్వంలోనే జరిగిందన్నారు. అంగన్‌వాడీల 24 రోజుల సమ్మె, ఆశా వర్కర్ల 105 రోజులు సమ్మె పాదయాత్రతో పార్టీ ఈ కాలంలో జరిగిన 15 రోజుల నిరోధిక సమ్మె, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల పెంపు జీవో విడుదల జీవో అమలు కోసం జరిగిన పోరాటాలలో భాస్కర్ కీలక పాత్ర పోషించారన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల పర్మినెంట్ కోసం జరిగిన 36 రోజుల సమ్మె, వైద్య, ఆరోగ్య రంగంలో వివిధ కేటగిరీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎం, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పర్మినెంట్ కోసం జరిగిన 7 రోజుల సమ్మె సమరశీల ఉద్యమాల్లో పాలడుగు భాస్కర్ ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగ కార్మిక సంఘాల జేసీలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉండి పిఆర్సి, ఐఆర్ ఫిట్ మెంట్ సాధన కోసం ఉద్యమించారన్నారు. 19,000 మంది వీఆర్ఏలను పర్మినెంట్ చేస్తూ జీవోను జారీ చేయడంలో పాలడుగు భాస్కర్ చేసిన కృషి కీలకము అన్నారు. రాష్ట్రంలో 53,000 మంది ఆర్టీసీ ఉద్యోగుల హక్కులు పరిరక్షణ కోసం జరిగిన 56 రోజుల నిరవధిక సమ్మెలో రాష్ట్రమంతా పర్యటించి ఆ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారన్నారు. వ్యవసాయ మార్కెట్ హమాలీ, సివిల్ సప్లై హమాలీ, వ్యవసాయ మార్కెట్ సెక్యూరిటీ గార్డ్స్, దడవాయి, బేవరేజస్ హమాలీలతోపాటు ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్, ఆటో, ట్రాలీ, డిసిఎం కార్మికులకు సమగ్ర చట్టం కోసం జరిగిన అన్ని పోరాటాలకు నాయకత్వం వహించారు. భవన నిర్మాణ కార్మికుల, వెల్ఫేర్ బోర్డు నిధులు దుర్వినియోగం కాకుండా అరికట్టాలని, రెన్యువల్ కాని కార్మికుల రెన్యువల్ చేయాలని, లక్ష మోటార్ సైకిళ్లు ఇస్తామన్న ముఖ్యమంత్రి కేసీఆర్ వాగ్దానం అమలు చేయాలని జరిగిన పోరాటంలో పాలడుగు భాస్కర్ కీలక పాత్ర పోషించారన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీ వేదిక కావాలన్నారు. అప్పుడే కార్మికుల సమస్యల పరిష్కారం అవుతాయన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కావాలంటే మన కార్మిక వర్గ ప్రతినిధిని అసెంబ్లీకి పంపించాలన్నారు. భాస్కర్‌ను గెలిపించి అసెంబ్లీలో కార్మిక వర్గ వాణిని వినిపించేలా కృషి చేద్దాం అని వారు పిలుపునిచ్చారు.

అమాయక ఆదివాసీలపై దుశ్చర్యలు తగవు

• పోలీస్ ఇన్ఫార్మర్ల నెపంతో చిరు వ్యాపారులను లూటీ

• మావోయిస్టుల వరుస దుశ్చర్యలతో బిక్కు బిక్కుమంటున్న ఆదివాసీలు



నవతెలంగాణ-చర్ల

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాల్లో నివసించే ఆదివాసీ ప్రజలు నిషేధిత సీపీఐ మావోయిస్టుల దుశ్చర్యల వల్ల అడవులలో పశువులను మేపడానికి, వంట చెరకు, ఇతర అవసరాల కోసం ఆదివాసీ గ్రామాల సమీపాన ఉండే అడవులలోనికి వెళ్లడానికి భయపడుతూ మానసిక వేదనని అనుభవిస్తున్నారని జిల్లా ఎస్పీ డా.వినీత్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణ-ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టు పార్టీ గత కొంతకాలంగా ఆదివాసీ గ్రామాల సమీప అడవుల్లో ప్రెషర్ బాంబులను, బూబీట్రాప్స్‌ను అమరుస్తూ ఆదివాసీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఈ నెల 21న చర్ల మండల సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం చింత వాగు దగ్గర ప్రెజర్ బాంబు పేలి ఒక ఆదివాసీ తీవ్రంగా గాయపడ్డాడని తెలిపారు. అతని కాళ్లు పూర్తిగా ధ్వంసమై ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని పేర్కొన్నారు. ఇటీవల చర్ల మండలం పూసుగుప్ప సమీప అటవీ ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన ప్రెజర్ మైన్ లను తొక్కడం వలన గ్రామానికి చెందిన ఒక ఆదివాసీ రైతు ఆవు చనిపోగా, కొన్ని అడవి జంతువులు మరణించినాయి. మావోయిస్టుల దుశ్చర్యల వలన విసుగు చెందిన చర్ల మండల ఆదివాసీలు మావోయిస్టు పార్టీ అగ్రనాయకత్వాన్ని ప్రశ్నించగా, ఆదివాసీలను అడవులలో తిరగడం మానేయండి లేదా ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేసి మైదాన ప్రాంతానికి వెళ్లిపోండని బెదిరింపులకు పాల్పడడం, లేకపోతే మీ చావు మీరు చావండని చెప్పిన నిర్లక్ష్య పూరిత సమాధానం మావోయిస్టుల మానసిక అపరిపక్వతను, ఆదివాసీల పట్ల వారి వైఖరిని తెలియజేస్తుందని తెలిపారు.అదేవిధంగా 20న దుమ్ముగూడెం మండలం పెద్ద నల్లబెల్లి గ్రామానికి చెందిన పూసం రాకేష్, గోపాల్ అనే ఇద్దరు ఆదివాసీ నిరుపేద సంత వ్యాపారులను నిర్బంధించి వారిని చితకబాది వారి దగ్గర ఉన్న సరుకులను మావోయిస్టులు దోచుకోవడం, చిరు వ్యాపారులమని, ఆదివాసీలమని బతిమాలినా వినకుండా పోలీస్ ఇన్ఫార్మర్లనే నెపం వేసి హతమారుస్తామని బెదిరించి వారి దగ్గర ఉన్న నిత్యావసరాలను సరుకులను దోచుకోవడం మావోయిస్టుల దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. జల్, జంగిల్, జమీన్ కోసం ఆదివాసీ ప్రజల కోసం పోరాడుతున్నామని మాయమాటలు చెబుతూ తమ స్వప్రయోజనాల కోసం ఆదివాసీలపైనే భౌతిక, మానసిక దాడులకు పాల్పడుతున్నారని చెప్పారు. దోచుకుంటున్న మావోయిస్టులను తమ గ్రామాల్లోకి రానివ్వకుండా, అడవుల్లో తిరగకుండా బహిష్కరించాలని ఆదివాసీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఆదివాసీల పట్ల మావోయిస్టులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి పట్ల, పాల్పడుతున్న భౌతిక, మానసిక దాడుల పట్ల ఆదివాసీ సంఘాల నాయకులు, పౌర సంఘాలు, ప్రజా ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు తమ వైఖరిని తెలియజేస్తూ ఖండించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

తమ్మినేని సంఘమిత్ర ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-నేలకొండపల్లి

సిపిఐ(ఎం) పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ ఆయన తనయుడు తమ్మినేని సంఘమిత్ర శుక్రవారం మండలంలోని అనాసాగరం గ్రామంలో పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా కష్టజీవుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తన తండ్రి అనేక ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజల మనసులను గెలుచుకున్న నాయకుడు అన్నారు. అటువంటి వ్యక్తికి ఓటు వేసి గెలిపించుకోవడం ద్వారా పేదల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రస్తుతం డబ్బు ప్రలోభాలతో కలుషితమవుతున్న రాజకీయాలను తిప్పి కొట్టి నీతికి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన తన తండ్రికి అత్యధిక ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు ఎడ్ల తిరుపతిరావు, శాఖ కార్యదర్శులు బొడ్డు మధు, నున్న మధుసూదన్ రావు, సభ్యులు పాపినేని వెంకటేశ్వర్లు, జోగుపర్తి గోవిందరావు, దుంపల యేసు, బొడ్డు సెలవరాజు, బొట్టు దినేష్, రాము, గోనుగుంట్ల అనిల్, గడపుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.